PRGI Reg No -"APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 199, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 09 - సెప్టెంబర్ - 2026 , వెల రూ.5/-



## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు.. రైల్వే మంత్రి కీలక ప్రకటన

- వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్వినీ వైష్ణవ్

## ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే: డొనాల్డ్ ట్రంప్



- ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు పడిపోతాయన్న ట్రంప్
- గ్యాలన్ పెట్రోల్ ధర 2 డాలర్ల కంటే తక్కువకు వస్తుందని జోస్యం
- ట్రూత్ సోషల్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన అధ్యక్షుడు
- ఇరాన్ ఇంధన వనరులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ హెచ్చరిక



## నా కొడుకుని చూసి చాలా గర్విస్తున్నా: సీఎం విజయ్ తండ్రి చంద్రశేఖర్

- మహిళల గౌరవంపై విజయ్ తీసుకున్న నిర్ణయాలు సంతోషాన్ని ఇచ్చాయన్న చంద్రశేఖర్
- ప్రత్యర్థి పార్టీల చవకబారు ఆరోపణలను ప్రజలు నమ్మరని వ్యాఖ్య
- ప్రతిపక్షాల విమర్శలను విజయ్ తిప్పికొట్టిన తీరు సంతోషాన్ని ఇచ్చిందని వెల్లడి

## అభివృద్ధితో ఓటు బ్యాంకును పెంచుకుందాం: చంద్రబాబు



- ఓటు వేయని వారినీ మార్చుకుందాం
- 2026-27లో రాష్ట్ర జీఎస్డీపీ రూ.20.35 లక్షల కోట్లుగా ఉంది
- 15-20 రంగాల్లో అభివృద్ధి ద్వారా జీఎస్డీపీని మరింత పెంచాలి
- రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గాల అభివృద్ధిని అనుసంధానం చేసి ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచాలి

# నా వడోదరా అద్భుతం..
# ప్రధాని మోదీ భావోద్వేగం

### వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు

- ★ స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- ★ వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- ★ పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- ★ మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్



ఢిల్లీ: గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. మిగతా 2 లో



## ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ... డిప్యూటీ సీఎం

- బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోంది
- తాతా మధు, నవీన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించింది
- సభాపతిని అంటే సభ మట్టత్వాన్ని అన్నట్లే
- దళిత వర్గాల్లో పుట్టి ఎదిగి వచ్చిన వ్యక్తి స్పీకర్ గడ్డం ప్రసాద్

## శాసనసభకు, స్పీకర్ స్థానానికి,
# రాష్ట్ర ప్రజలకు అవమానం

### తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పి ఆయనతో రాజీనామా చేయించాలి

- ➢ ఎమ్మెల్సీ తాతా మధుతో కేసీఆర్ రాజీనామా చేయించి, క్షమాపణ చెప్పాలి
- ➢ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్



హైదరాబాద్: రెండో రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. (మంగళవారం, సెప్టెంబర్ 8వ తేదీ) సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష బీఆర్ఎస్- ప్రభుత్వ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రధానంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ అంశంపై సభ హోరెత్తిపోయింది. దీనిలో భాగంగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలపై చర్యలకు సభలో తీర్మానం పెట్టారు. మిగతా 2 లో

## ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాని సోషల్ మీడియాలో తిప్పికొట్టాలి

### సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్ గా వాడుతున్నారు? టీడీపీ నేతలను ప్రశ్నించిన లోకేశ్

- సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్ గా వాడుతున్నారు?: టీడీపీ నేతలను ప్రశ్నించిన లోకేశ్
- సోషల్ మీడియా వినియోగంపై టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం
- అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



అమరావతి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' మిగతా 2 లో

# వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు..
# పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి

### ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశం

- ★ ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ★ ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలని హెచ్చరిక
- ★ ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచన
- ★ 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- ★ టెక్నాలజీ సాయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



అమరావతి: ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, మిగతా 2 లో



### మహిళల ముందు హరీశ్ రావు
## బట్టలు విప్పుతారా?: సీతక్క ఫైర్

- దళిత వర్గానికి చెందిన స్పీకర్ కు గౌరవం ఇవ్వడం లేదన్న సీతక్క
- సభను తోసింది ఎవరో వీడియో చూస్తే తెలుస్తుందన్న మంత్రి
- మహిళా పోలీసు అధికారులపై బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని వెల్లడి

## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..



- కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ
- ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్
- దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని మోదీ ఫోటో పెట్టాలి బీజేపీ మండల అధ్యక్షుడు పొట్టే గంగాధర్ డిమాండ్



యాడికి సెప్టెంబర్ 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయిస్తున్నప్పటికీ, స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయకపోవడం విచారకరమని బీజేపీ యాడికి మండల అధ్యక్షుడు పొట్టే గంగాధర్ పేర్కొన్నారు. యాడికి మండలంలోని గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ షాపులు, పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో నిర్మించే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు, ఉపాధి హామీ పనులు, ఉచిత రేషన్ బియ్యం మరియు అంగన్‌వాడీ కేంద్రాలకు పోషకాహారం వంటి సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అమలు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధికి భారీగా నిధులు అందిస్తున్న ప్రధాని ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే అన్ని మండల, గ్రామ స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని మోదీ చిత్రపటాన్ని అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌పై యాడికి పంచాయతీ ఈవో శ్రీమతి గీతకు వినతిపత్రంతో పాటు ప్రధాని మోదీ చిత్రపటాన్ని అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చింత చౌదయ్య, ఉపాధ్యక్షులు ఎమ్. రామకృష్ణ, రామాంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గిరి ప్రసాద్, బీజేవైఎమ్ మండల అధ్యక్షుడు ఎన్. సాయిరామ్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజేష్, చేనేత సెల్ కన్వీనర్ రమణ, సోషల్ మీడియా కన్వీనర్ పి. శంకర్, మండల కార్యదర్శులు పుల్లం సురేష్, మహేంద్ర, అంజి, చింతలపల్లె రాజు, ఉప్పలపాడు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 08; నేటి శుభోదయ : ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా పింఛన్లు పొందేందుకు అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు సూచించారు. అర్హులైన లబ్ధిదారులు తమ కేటగిరీకి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత వార్డు సచివాలయం (స్వర్ణ వార్డు)లో దరఖాస్తులు సమర్పించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రైస్ కార్డు, ఓటర్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను సమర్పించాలి. సొంత లేదా అద్దె ఇంటికి సంబంధించిన కరెంటు మీటర్ నంబర్, ఇంటిపన్ను నంబర్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్, ఆధార్ అప్‌డేట్ హిస్టరీ వివరాలు అందజేయాలని సూచించారు. వితంతు పింఛను కోసం భర్త మరణ ధ్రువీకరణ పత్రం, వికలాంగుల పింఛను కోసం సదరం సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పత్రాలతో తమకు సంబంధించిన వార్డు సచివాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## "బాలికల సంరక్షణ రక్షణ బాధ్యత వారి చేతిలోనే సీఐ శ్రీనివాసరావు"



తాడేపల్లిగూడెం రూరల్ సెప్టెంబరు 8 (నేటి-శుభోదయ) ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బాలికల సంరక్షణ వారి చేతుల్లోనే ఉంటుందని శక్తి యాప్ ఉపయోగించుకుని వారి సంరక్షణ పోలీసులకు అప్పగించని తాడేపల్లిగూడెం రూరల్ సిఐ బి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పెంటపాడు డియర్ గో ఇంకా జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం ఉమెన్ సేఫ్టీ, యాంటీ ర్యాగింగ్, ఫోక్సో యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ముందుకు వెళ్లేలా ఉండాలని ఏ సందర్భంలో అయినా సమస్యలను ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ ఉపయోగించుకుని ఆపదలో కానీ, ప్రమాదంలో ఉన్న సమయంలో ఎలా ఆ యాప్ రక్షణగా పనిచేస్తుందో వివరించారు. ర్యాగింగ్ పాల్పడిన వారికి చట్టం ఎలాంటి శిక్షలు విధిస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## "దేశంలో వృద్ధిరేటు పెరిగితే ఆత్మహత్యలు తగ్గాలి గాని పెరగటం ఏమిటి సిపిఎం జిల్లా కార్యదర్శి జేఎన్వి గోపాలం"




పెంటపాడు సెప్టెంబరు 8 (నేటి- శుభోదయ) కేంద్ర ప్రభుత్వం వృద్ధిరేటు పెరుగుతుందని చెబుతున్నప్పుడు దేశంలో సమస్యలు పరిష్కారం కావాలి, ఆత్మహత్యలు తగ్గాలి కానీ ఈ కాలంలో పెరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలం ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం పెంటపాడు ప్రజా సంఘాల కార్యాలయం వద్ద జరిగిన సిపిఎం విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్నపూర్ణ గా పేరుగాంచిన పశ్చిమగోదావరి జిల్లాలోని కుటుంబాలకు కుటుంబాలే ఈ కాలంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి ప్రధాన కారణం ఆర్థిక పరిస్థితులే అన్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిని గురించి గొప్పలు చెబుతున్న నేపథ్యంలో ప్రజల కొనుగోలు శక్తి, ఉపాధి, వీధి వ్యాపారం ఎలా ఉంది అనే విషయాన్ని పరిశీలన చేస్తే అభివృద్ధి అనేది డొల్ల ప్రచారం అని స్పష్టమవుతుందని అన్నారు. ఈ కాలంలో ఉపాధి కోల్పోయి వీధిన పడ్డ వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని ఉద్యోగాలు లేని వారి సంఖ్య కూడా సుమారు 16% ఉందంటే అభివృద్ధికి ఎంత దూరంలో ఉన్నామో అర్థమవుతుందని అన్నారు. ఒక ప్రక్క ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంటే పాలకులు ధరలు మీద ధరలు పెంచి ప్రజలు నడ్డి విరుస్తున్నారని అన్నారు. పాలకులు చూపులన్నీ పైనే ఉన్నాయి తప్ప క్రింది స్థాయిలో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్న విషయాల్ని గమనించడంలో పాలకులు విఫలవుతున్నారని అర్థమవుతుందని అన్నారు. తక్షణమే రాబోయే కరువు పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని ధరలు తగ్గించడం, ఉపాధి కల్పించడం ఎల్ ని నో ప్రభావాన్ని ఎదుర్కోగలిగే ప్రణాళికను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలు నివారించేందుకు తగిన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి వడ్డీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిరపరపు రంగారావు, బంకురు నాగేశ్వరరావు, కొమ్మూరు గోపి, పెనగంటి దుర్గ, బర్ల బాలాజీ, దత్తు రాము, తెర్లి రాజేష్, పూడి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ నియోజకవర్గంలో అందరికీ ఆదర్శం - 83 ఏళ్ల సూరపనేని పరంధామయ్య

**-తెలుగుదేశం పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలను పార్టీ కార్యకర్తలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి:- సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాము -83 ఏళ్ల వయసులో పార్టీ కోసం ఆయన చేస్తున్న పనులు చాలా గొప్పవి:-సీఎం చంద్రబాబు**



అమరావతి , సెప్టెంబర్ 8 నేటి శుభోదయ: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన డోర్ టు డోర్ పాంప్లెట్ పంపిణీ కార్యక్రమం ఘనంగా సాగింది. గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని నిరూపిస్తున్నారు సూరపనేని పరంధామయ్య. 83 సంవత్సరాల వయసులో కూడా యువకులకు సైతం స్ఫూర్తినిచ్చేలా, చేతిలో పార్టీ అభివృద్ధి పాంప్లెట్ తో ప్రతి ఇంటికి తిరుగుతూ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికంటే ఎక్కువ ఇళ్లు తిరిగి, ఎక్కువ మందిని కలిసి రికార్డు సృష్టించారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, నిబద్ధతకు నిదర్శనంగా నిలిచారు. పరంధామయ్య లాంటి అనుభవజ్ఞులు పార్టీకి పెద్ద బలం. ఆయన మాటకు మండలం విలువ ఉంది. ఆయన ఇంటింటికి వెళ్లి అభివృద్ధి పనుల గురించి చెబుతుంటే ప్రజలు ఎంతో శ్రద్ధగా వింటున్నారు"వయసుతో సంబంధం లేకుండా పార్టీ కోసం, ప్రజల కోసం ఆయన చేసే సేవలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ స్ఫూర్తిదాయకం.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు 11లోగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలంటూ ఎస్ఈసీ ఆదేశం

అమరావతి, సెప్టెంబర్ 8 నేటి శుభోదయ: రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు త్వరలో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ఫొటో గుర్తింపు ఓటర్ల జాబితాల ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశారు. గ్రామ పంచాయతీల వారీగా ఇటీవల ప్రచురించిన ఓటర్ల జాబితాల్లో నుంచి మళ్లీ ఎంపీ టీసీ, జడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ఈ నెల 11లోగా జాబితాలు ప్రచురించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖను ఎస్ఈసీ ఆదేశించారు. జడ్పీటీసీ స్థానాలకు జడ్పీ సీఈవోలు, ఎంపీటీసీ స్థానాలకు ఎంపీడీవోలు జాబితాలు ప్రచురించాలని సూచించారు.

## మచిలీపట్నం సాహితీ మణిహారం డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి

**-సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ**



మచిలీపట్నం,సెప్టెంబర్ 8 నేటి శుభోదయ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పురిటిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి మచిలీపట్నం సాహితీ మిత్రుల సభ్యురాలు కావడం మచిలీపట్నానికే గర్వకారణం అని సాహితి మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మంగళవారం మచిలీపట్నంలో డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతిని సాహితీమిత్రుల తరఫున అభినందించారు. డాక్టర్ ఓలేటి సాహితిమితులు సంస్థ సభ్యురాలుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రావి రంగారావు "పద్య కవితలు ఒక పరిశీలన" అనే అంశంపై ఎం. ఫిల్ చేయటం "రావూరి భరద్వాజ పాకుడు రాళ్లు ఒక పరిశీలన అనే అంశంపై పి. హెచ్.డి పొందిన ఉత్తమ తెలుగు ఉపాధ్యాయిని ఓలేటి అని బాలాజీ అన్నారు.. ఆమె ఇప్పటికే నాలుగు పుస్తకాలు రచించి సాహితీ సేవలో తన వంతు సహాయ అందించాలని అన్నారు. సర్వ శిక్ష అభియాన్ వారి కృష్ణా తరంగాలు పిల్లల మాసపత్రిక సంపాదక వర్గం పనిచేయటం, మచిలీపట్నం సాహితీ మిత్రులు పక్షాన "కొత్త పూలు" కవితా సంకలనం పద్య పుష్పకం అనే పద్య కవిత సంకలనం, తేనె చినుకులు బడి పిల్లల కవిత సంకలనాలకు సంపాదకత్వం వహించి తనదైన శైలిలో సాహిత్య రంగానికి ఓలేటి సేవలందించారని బాలాజీ అన్నారు. 2019, 2022 సంవత్సరాలలో కృష్ణాజిల్లా విద్యాశాఖచే ఉత్తమ ఉపాధ్యాయరాలు పురస్కారాలు, రాష్ట్రస్థాయి పద్యాల పోటీలలో వచ్చినా కవిత పోటీలలో అనేక బహుమతులు ప్రశంసా పత్రాలు పొంది కవన కిరణాలు సాహిత్య సంస్థ ద్వారా కవిరత్న అనే బిరుదు, వాగ్దేవి కళా పీఠం ద్వారా కవికోకిల బిరుదు, 2023లో మహిళా రత్న 2024 లో గిడుగు పురస్కారాలను, గుంటూరు సాహితీ మిత్రులు సంస్థ ద్వారా "జీవన సాఫల్య పురస్కారాలు" పొంది రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాబడి రాష్ట్రస్థాయిలో మచిలీపట్నం సాహితి మిత్రుల సంస్థ కి గుర్తింపు తీసుకొచ్చిన ఓలేటి ఉమా సరస్వతి రాబోయే రోజుల్లో జాతి స్థాయిలో కూడా పురస్కారాలు అందుకోవాలని సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ కార్యదర్శి మేడిశెట్టి యోగేశ్వరరావు అన్నారు. సాహిత్య రంగంలో తనను ఉన్నతంగా తీసుకెళ్లడానికి ఎంతో సహకరించిన మచిలీపట్నం సాహితి మిత్రులు సంస్థ సభ్యుల సహకారం మరువలేనిదని డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి అన్నారు.

## ఇకపై 25 రోజులకే గ్యాస్ సిలిండర్ బుకింగ్ సదుపాయం

విజయవాడ, సెప్టెంబర్ 8 నేటి శుభోదయ: ఎల్పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్ వ్యవధిలో కీలక మార్పులు చేస్తూ కేంద్ర పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని గృహ వినియోగదారులందరికీ ఒకేవిధంగా 25 రోజుల వ్యవధిని నిర్ణయించింది. ఇరాన్-అమెరికా యుద్ధం కారణంగా కేంద్ర ప్రభుత్వం గతంలో నిబంధనలను మార్పు చేసింది. రీఫిల్ బుకింగ్ కోసం నగర, పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజులు వేచి ఉండాల్సి వచ్చేది. కొత్త నిబంధనల ప్రకారం దేశవ్యాప్తంగా అన్ని గృహ ఎల్పీజీ వినియోగదారులకు (పట్టణ, గ్రామీణ) రీఫిల్ బుకింగ్ కనీసం 25 రోజుల వ్యవధి తప్పనిసరి. ఈ మార్పు వెంటనే అమలులోకి వస్తుందని సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి

## "సమాజ నిర్మాణానికి పునాదులు వేసేది ఉపాధ్యాయులే ఎంఈఓ లు శ్రీనివాస్,రామకృష్ణ"



పెంటపాడు సెప్టెంబర్ 9 (నేటి- శుభోదయ) సమాజ నిర్మాణానికి పునాదులు వేసేది ఉపాధ్యాయులేనని పెంటపాడు ఎంఈఓ లు ఎం. శ్రీనివాస్, డాక్టర్ ద పి.వి.రామకృష్ణలు పేర్కొన్నారు. పెంటపాడు లో మంగళవారం స్థానిక ఎస్ టి వి ఎన్ హిందూ హైస్కూల్లో జరిగిన పాఠశాల ఉపాధ్యాయులు ఇలపర్తి రామారావు కి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందన సభ జరిగింది. ఈ సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నా పాఠశాలలో కొంతమందిని మాత్రమే విద్యార్థులు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. సమర్థవంతమైన విద్యాబోధనతో రామారావు విద్యార్థుల మనసులో సుస్థిర స్థానం పొందారని అన్నారు. ఎంఈఓ 2 టివి రామకృష్ణ మాట్లాడుతూ రామారావు అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని అభినందించారు. రామారావు గత వేసవిలో విద్యార్థుల కోసం పలు గ్రామాలు పర్యటించి విద్యార్థులను పాఠశాలలో చేరే విధంగా కృషి చేశారని అన్నారు. పాఠశాల పునర్ వైభవం తీసుకురావడానికి తమ సహకారం అందజేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రమశిక్షణతోనే విజయాలు పొందగలరని అన్నారు. పాఠశాలకు చెందిన చాలా మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి పేరు తో జీవిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు అయినా, తల్లిదండ్రుల కైనా తరగని ఆస్తి చదివేనని అన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన విద్యార్థులే సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుదుళ్ళ నారాయణరావు, అక్కిరిపల్లి బుజ్జి, కమలాబాయి, టీ. రవికుమార్, పి.కేశవ, నత్త విజయ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## 'కోరుకొండలో అత్యాధునిక వసతులతో నూతన పోలీస్ స్టేషన్ ని త్వరలో నిర్మిస్తాం'

**- ఎమ్మెల్యే 'బత్తుల' - శిథిలావస్థకు చేరిన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..**

**- త్వరలోనే నూతన భవన నిర్మాణం చేపడతామని స్పష్టమైన హామీ..**



కోరుకొండ, సెప్టెంబర్ 8, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); కోరుకొండ మండల కేంద్రంలోని పాతబడిన, శిథిలావస్థకు చేరిన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను, భవన పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడారు. వర్షకాలంలో భవన రక్షణ, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అలాగే స్టేషన్‌కు వచ్చే ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నూతన భవన నిర్మాణ ప్రతిపాదనలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన రక్షణ, శాంతిభద్రతలు అందించడంతో పాటు సిబ్బందికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు త్వరలోనే కోరుకొండలో అధునాతన సౌకర్యాలతో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... 'ప్రజా రక్షణలో కీలక పాత్ర పోషించే పోలీస్ శాఖకు సరైన వసతులు ఉండటం అత్యంత ఆవశ్యకం. శిథిలమైన ఈ భవన స్థానంలో అన్ని వసతులతో కూడిన కొత్త భవన నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయించి, పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం..'అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సి.ఐ. ఆర్. శివాజీ, సిబ్బంది, మరియా జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోరుకొండ దేవస్థానం రైతుల రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులతో అత్యవసర సమీక్ష..!

**- కోరుకొండ ఎం.ఆర్.ఓ. కార్యాలయంలో అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే..!**

**- అక్కడికక్కడే పలు సమస్యలకు తక్షణ పరిష్కారం..!**

**- రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక..!**



కోరుకొండ, సెప్టెంబర్ 8, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); కోరుకొండ దేవస్థానం రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం కోరుకొండ మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బలరామకృష్ణ సందర్శించి, తహశీల్దార్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బందితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, పాస్ పుస్తకాలు, మ్యుటేషన్లు, మరియు ఇతర రెవెన్యూ అర్జీల గురించి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారి సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీక్ష సమయంలోనే వచ్చిన పలువురు రైతుల దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, సులభంగా పూర్తి చేయగలిగిన కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి సంబంధిత పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ.. మాట్లాడుతూ.... రైతు సంక్షేమమే మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత పెంచి, రైతులకు ఎలాంటి శ్రమ లేకుండా వేగవంతమైన సేవలు అందించడమే మా లక్ష్యం. అర్జీల పరిష్కారంలో ఆలస్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు రొంగలి శ్రీనివాస్, కాటూరి మోహన్, బదిరెడ్డి దొర, క్రీ వీర గణేష్, ఉప్పలపాటి వీరాస్వామి, సూరంపూడి సూరిబాబు, జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర అదనపు డైరెక్టర్ బి.వి. రావు



యాడికి సెప్టెంబర్ 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర అదనపు డైరెక్టర్ బి.వి. రావు సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ పైలట్ ప్రాజెక్ట్ పురోగతిపై వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. రోగుల పేర్ల నమోదు, వారి వైద్య చరిత్ర, దీర్ఘకాలిక వ్యాధుల వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరుస్తున్న తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలో డిజిటల్ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో భాగంగా ల్యాబ్ రికార్డులను, మందుల నిల్వల రిజిస్టర్లను కూడా అదనపు డైరెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డైరెక్టర్ బి.వి. రావుతో పాటు స్వస్తి సీనియర్ డైరెక్టర్ ఉమాశంకర్, పాత్ స్టేట్ లీడర్ సుధీర్, పీఎంఓ స్టేట్ లీడర్ మహేష్ కుమార్, స్వస్తి స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ శివ కిషోర్, వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, ఏకాకేర్ బెంగళూరు మేనేజర్ శ్యామ్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు...

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు వరలక్ష్మికి ఘన సన్మానం



యాడికి సెప్టెంబర్ 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని నెంబర్ 4 ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పోతుల వరలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సందర్భంగా పాఠశాలలో అభినందన సభ, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు కాశప్ప, సీతారామాంజనేయులు హాజరై వరలక్ష్మిని దుస్తులు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ, తమ మండలానికి చెందిన ఉపాధ్యాయురాలికి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడం మండల విద్యాశాఖకే ఎంతో గర్వకారణమని కొనియాడారు. రోజువారీ బోధనతో పాటు వారానికి ఒక రోజు ప్రత్యేకంగా స్కౌట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, చిన్నతనం నుంచే విద్యార్థులలో క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది కూడా వరలక్ష్మిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శైలజకుమారి, రవీంద్ర, పద్మావతి, రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మి, సర్వేశ్వర రెడ్డి, బ్రహ్మయ్య, ఖాదర్ వలి, ప్రతిభ రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**– జిల్లాలోని వయోజనుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించడమే అక్షర ఆంధ్ర లక్ష్యం**



అనంతపురం, సెప్టెంబర్ 08 : నేటి శుభోదయ : -60వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా అనంతపురం రూరల్ మండల మహిళ సమాఖ్య కార్యాలయం ప్రాంగణంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.– ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈఓ) విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని వయోజనుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించడమే అక్షర ఆంధ్ర లక్ష్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని వినియోగించుకుని జిల్లాలోని స్వయం సహాయక సంఘాలలోని నిరక్షరాస్య మహిళలు, విబి జి రాంజీ గ్రూపు సభ్యులలోని పురుషులు మరియు సమాజంలో 15 సంవత్సరాలు వయస్సు పైబడిన నిరక్షరాస్య వయోజనులు అందరూ ఈ కార్యక్రమం ద్వారా సెప్టెంబరు 08, 2026 నుండి ఫిబ్రవరి నెల 2027 వరకు నిర్వహించబడుతున్న 'అక్షర ఆంధ్ర' అభ్యసన తరగతులకు హాజరై చదువుకోవాలని తెలిపారు.– ఈ కార్యక్రమములో జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి నాసర రెడ్డి మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే జిల్లాలోని నిరక్షరాస్యులను గుర్తించి ప్రతి పది మంది చదువురాని వారికి ఒక వాలంటరీ టీచర్ ని గ్రామములోని విఓఎ, ఫీల్డ్ అసిస్టెంట్ ల ద్వారా వెల్ఫేర్ అసిస్టెంట్స్ ఎంపిక చేయడం జరిగిందన్నారు. చదువు ఉంటే జీవితంలో స్థిర పడగలమని, అభివృద్ధి చెందగలమని, అందరు చదువుకోవాలని కోరారు.– జిల్లా పంచాయతి అధికారి నాగరాజు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలందరూ అభివృద్ధి చెందాలన్నారు. – వయోజన విద్య ఉపసంచాలకులు ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈరోజు నుండి వాలంటీర్ టీచర్లు స్వచ్ఛందంగా బోధన చేస్తారని, అభ్యాసకులు దగ్గరలో గల అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలలో ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయన్నారు. అక్షర ఆంధ్ర యాప్ ద్వారా వీడియో పాఠాలు మరియు టెక్స్ట్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని, మొత్తం మీద 40 గంటలు పాఠ్యపుస్తకాలు, 45 గంటలు వర్క్ బుక్ ఎక్సర్సైజ్, 15 గంటలు వీడియో పాఠాలు భోదించడం జరుగుతుందన్నారు. తదనంతరం మార్చి నెలలో ఎన్ ఐ ఓఎస్ వారు నిర్వహించే ఎఫ్ ఎల్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తించబడడం ద్వారా అనంతపురం జిల్లా అక్షరాస్యత అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.వయోజన విద్య సహాయ సంచాలకులు బి.వి.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ ఫైనాన్షియల్ లీటరసీ, ఫంక్షనల్ లీటరసీపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని స్వయం సహాయక సంఘ గ్రూపు సభ్యులకు తెలియజేశారు.మండల అభివృద్ధి అధికారి దివాకర్ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలాన్ని చదువుకున్న విద్యార్థినీ విద్యార్థుల సహకారంతో వయోజనులలో అక్షరాస్యత అభివృద్ధిని సాధిస్తామని హామీ ఇచ్చారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం ప్రత్యేకించి ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు చాలా ఉపయోగపడుతుందని దీని ద్వారా సమాజంలో పేదరికం నిర్మూలించవచ్చని, వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వయోజన విద్య సిబ్బంది పి.సూర్యనారాయణ, పర్యవేక్షకులు జి.పరమేశ్వరప్ప, జి.వి.రమణ, జి.రవి, పి.శ్రీధర్, ఎం.లక్ష్మినారాయణ, ఎ.పి.ఎం రవి, ఎ.పి.ఓ నాంచారమ్మ, వెలుగు సీసీలు, వివోఏలు, ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు, ఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ పాల్గొన్నారు. పొదుపు మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల ద్వారా చదువు ప్రాధాన్యత గురించి వివరించడం అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పక్షోత్సవాలలో భాగంగా వివిధ కాళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందచేయడం జరిగింది.

## మాతృ మరణాల తగ్గింపులో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర..

**– మాతృ మరణాలు నివారించేందుకు ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలి**

**– జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**




అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 08 : నేటి శుభోదయ :-మాతృ మరణాలు తగ్గింపులో స్వస్తి, ఫాగ్సి, ఆదను లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి సహకరించడం వల్ల కాన్పు సందర్భంగా జరిగే మాతృ మరణాలు బాగా తగ్గిపోయాయని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్యులకు, స్టాఫ్ నర్స్ లకు క్షేమకర కాన్పులు చేయడంపై శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రిలో ఎన్ని వసతులు ఉన్నా మాతృ సంరక్షణకు అవసరమైన సాంకేతికత లేకపోతే పరిపూర్ణత రాదని చెప్పారు. మాతృ మరణాలు ఎక్కువగా కాన్పు సందర్భంలో జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామస్థాయిలో కూడా ఆరోగ్య సిబ్బందికి మాతృ ఆరోగ్య సంరక్షణకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు మానవతా దృక్పథంతో, సేవాభావంతో అందిస్తున్నట్లు చెప్పారు. స్వస్తి తమ శిక్షణ సేవలు ప్రైవేట్ రంగానికి, ఆర్డిటి లాంటి స్వచ్ఛంద సంస్థలకు కూడా అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిక్షణ పొందిన వైద్యులు తమ ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ అందించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్వస్తి సాంకేతిక నిపుణులు డా.నాగేంద్ర, ట్రైనింగ్ టీం లీడర్ డా.స్టెఫీ, జిల్లా సమన్వయకర్త విజయ్ కుమార్, ఫ్యాగ్సి సంస్థ శిక్షకులు డాక్టర్ సుచిత్ర, డాక్టర్ హర్షిత, జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు సమష్టిగా పనిచేయాలి



**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్**

అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 08 నేటి శుభోదయ : విజయవాడలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో రెండో రోజు నిర్వహించిన టీడీపీ లీడర్షిప్ కాంక్లేవ్ సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్ ,సవితమ్మ, టీడీపీ ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ, బండారి శ్రావణి, ఎమ్మెస్ రాజు ,పరిటాల శ్రీరామ్ , ఎంపీలు, ఎమ్మెల్సీలు, పలువురు పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.సమావేశానికి ముందు టీడీపీ కార్యాలయ ఆవరణలోని మహానేత ఎన్టీఆర్ భారీ విగ్రహానికి మహిళా ఎమ్మెల్యేలు నివాళులర్పించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు పరిటాల సునీత, బండారు శ్రావణి, రెడ్డప్ప గారి మాధవి, భూమా అఖిలప్రియ, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తదితర మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ప్రజల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందిస్తున్న తీరు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పార్టీ నాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తూ, పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా నియోజకవర్గాల వారీగా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజలతో నిరంతరం మమేకమై టీడీపీకి మరింత బలమైన పునాది ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు.

## లీడర్షిప్ కాంక్లేవ్ లో పాల్గొన్న ఎం పి అంబికా లక్ష్మీనారాయణ



అనంత పురం సెప్టెంబర్ 08 నేటి శుభోదయ : టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన లీడర్షిప్ కాంక్లేవ్ రెండవ రోజు కార్యక్రమంలో ఎం పి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, జోనల్ ఇంఛార్జ్లతో కలిసి పాల్గొన్నాను.పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తదితర అంశాలపై ముఖ్యమంత్రి అందించిన మార్గదర్శకాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయి.

## టిడిపి లీడర్షిప్ కాంక్లేవ్ లో పాల్గొన్న మంత్రి సవిత




అనంత పురం సెప్టెంబర్ 08 నేటి శుభోదయ : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న తెలుగుదేశం లీడర్ షిప్ కాంక్లేవ్ కార్యక్రమంలో రెండోరోజైన మంగళవారం సీఎం చంద్రబాబు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ నారా లోకేశ్ తో పాటు పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత, ఇతర రాష్ట్ర మంత్రులు, కేంద్రమంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, టీడీపీ నాయకులు... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు... భోజన విరామ సమయంలో తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, ఇతర రాష్ట్ర మంత్రులు, కేంద్రమంత్రులతో కలిసి మంత్రి సవిత ఉత్సహంగా సందడి చేశారు.

## గవర్నర్పేటలో హోటళ్లు, మెస్లపై ముమ్మర తనిఖీలు



విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు మంగళవారం ఉదయం గవర్నర్పేట ప్రాంతంలో హోటళ్లు, మెస్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా గవర్నర్పేటలోని రామయ్య మెస్, కోటయ్య మెస్, సుబ్బయ్య మెస్, హవెలి హోటల్ తదితర ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, వంటగది పరిశుభ్రత, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.నిబంధనలు పాటించని ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులకు జరిమానాలు విధించారు. అందులో భాగంగా హవేలీ హోటల్ కు 5000 రూపాయల జరిమానా, రామయ్య మెస్సుకు నోటీసులు జారీ చేశారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని అధికారులు సూచించారు.హోటళ్లు, మెస్లు, టిఫిన్ సెంటర్లు, ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలతో పాటు అవసరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు సలీం అహ్మద్ , శానిటరీ ఇన్స్పెక్టర్లు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా ప్రతిరోజు త్రాగు నీటి పరీక్షలు నిర్వహించి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేస్తున్నాం



విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):- క్రమం తప్పకుండా ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించి ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని మాత్రమే సరఫరా చేసేటట్టు అధికారుల చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి అన్నారు. ఎమినిటీ సెక్రటరీలు, అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రతిరోజు తమ తమ వార్డుల్లో తమ తమ సెక్రటేరియట్ పరిధుల్లో నీటి పరీక్షలు కచ్చితంగా నిర్వహించి శుద్ధమైన త్రాగునీరు అందుతుందా లేదా అని నిర్ధారించుకోవాలని అన్నారు. ఎక్కడైనా త్రాగునీరు కలిసితం అవుతుందన్న సందేహం ఉన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించి కేవలం శుద్ధమైన త్రాగునీరే ప్రజలకు అందేటట్టు ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డెప్యూటీ ఇంజనీర్లు క్రమ తప్పకుండా నిర్ణీత సమయాల్లో వాటర్ ట్యాంకులు కడగటం, స్కవరింగ్ లు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. మరోవైపు నగరంలో నిరంతరాయంగా డీసిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు చేస్తూనే ఉండాలని, కాలువల ప్రవాహంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న వేసవి కాల దృశ్య తమ తమ పరిధిలో వారు తీసుకుంటున్న చర్యలపై ఒక ప్రణాళికను సిద్ధం చేసి త్రాగునీటిలో ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరా చేయుటకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేశారు వంటి విషయాలపై నివేదికను సమర్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.

## వాతావరణం పై ఎల్ని ఓప్రభావం అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించిన మానవతా విజయవాడ శాఖ



విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):-మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం సివిఆర్ గాల్స్ జూనియర్ కాలేజీ లో వాతావరణం పై ఎల్ని ఓ ప్రభావం అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అంశంపై మానవత విజయవాడ శాఖ అధ్యక్షులు, ప్రకృతి పరిశోధకులు నందిగం రఘునాథం ప్రసంగించారు. అనంతరం విద్యార్థులను అయా అంశాలపై పలు ప్రశ్నలను వేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలను, నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు దావులూరి సాంబశివరావు, మానవత విజయవాడ చైర్మన్ పగిడిపల్లి రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు

విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో దోమల నియంత్రణకు విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం సత్యనారాయణపురం మధ్యకట్ట ప్రాంతంలో బయాలజిస్ట్ సూర్యకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను బోట్ల సహాయంతో తొలగించడంతో పాటు, కాలువ గట్లపై యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. దోమల వృద్ధికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన మందులను పిచికారీ చేశారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ, నగరంలో దోమల నియంత్రణ కోసం నిరంతరం యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఫాగింగ్, యం ఎల్ ఆయిల్ స్ప్రేయింగ్, కాలువల్లో పూడికలు తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బందర్, ఏలూరు, రైవస్, బుడమేరు కాలువ తదితర ప్రాంతాల్లో తేలియాడే వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపు డెక్కలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు.దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల నివారణలో నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన బల్లా పల్లవి



అనంతపురం సెప్టెంబర్ 08 నేటి శుభోదయ :అనంతపురం నగరంలోని మార్కెట్ యార్డ్ లోశనివారం, ఆదివారం సంత తర్వాత మార్కెట్యార్డ్ను చైర్ పర్సన్ బల్లా పల్లవి పరిశీలించారు. అనంతరం సాయంత్రం వేళ కాటా వద్ద మైక్ ద్వారా ప్రకటనలు ఇస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించడంతో పాటు, పారిశుద్ధ్య కార్మికులతో మార్కెట్యార్డ్ శుభ్రతపై చైర్ పర్సన్ బల్లా పల్లవి మాట్లాడారు.అలాగే ఆర్ ఓ వాటర్ ప్లాంట్ పనులను కూడా పరిశీలించడం జరిగింది.

## నగరంలో విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు



విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో దోమల నియంత్రణకు విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం సత్యనారాయణపురం మధ్యకట్ట ప్రాంతంలో బయాలజిస్ట్ సూర్యకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను బోట్ల సహాయంతో తొలగించడంతో పాటు, కాలువ గట్లపై యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. దోమల వృద్ధికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన మందులను పిచికారీ చేశారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ, నగరంలో దోమల నియంత్రణ కోసం నిరంతరం యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఫాగింగ్, యం ఎల్ ఆయిల్ స్ప్రేయింగ్, కాలువల్లో పూడికలు తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బందర్, ఏలూరు, రైవస్, బుడమేరు కాలువ తదితర ప్రాంతాల్లో తేలియాడే వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపు డెక్కలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు.దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల నివారణలో నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మలేరియా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ అభివృద్ధికి ఎంపీ శివనాథ్ చిన్ని

**ప్రత్యేక చొరవ ఎంపీ లాడ్స్ ద్వారా రూ.15కోట్ల నిధుల కేటాయింపు**



విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):-విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎంపీ లాడ్స్ (మెంబెర్స్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ స్కీం ) ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. 18వ లోక్సభ కాలానికి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం రూ.15 కోట్లు కేటాయించగా, అందులో రూ.5,83,54,032 విలువైన పనులకు సిఫార్సులు చేయబడ్డాయి. ప్రస్తుతం రూ.8,86,45,968 నిధులు అందుబాటులో ఉన్నాయి. ప్రజా అవసరాలకు ప్రాధాన్యత విజయవాడ పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన తాగునీరు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్లు, రహదారి మౌలిక వసతులు, కల్వర్టులు, సాగునీటి సదుపాయాలు, శ్మశానవాటికల అభివృద్ధి తదితర పనులకు ఎంపీ చిన్ని ప్రాధాన్యతనిస్తున్నారు.2025--26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పలు పనులకు నిధులు మంజూరు కాగా, కొన్ని పనులు పూర్తయ్యాయి, మరికొన్ని పురోగతిలో ఉన్నాయి. 2026--27 సంవత్సరానికి కూడా ప్రజల స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు కొత్త పనులను ప్రతిపాదించారు.రూ.3,26, 32,000పైగా పనులకు సిఫార్సులు 2025--26 సంవత్సరానికి అయితే 2026 -27 సంవత్సరానికి రూ 2,57,22, 032 పైగా పనులను ప్రతిపాదించారు. వీటిలో జగ్గయ్యపేట మండలం వేదాద్రి వద్ద కృష్ణా నదిపై ఎత్తిపోతల సాగునీటి పథకానికి 2300 న్యూ పంప్సెట్ సరఫరా, ఏర్పాటు, విద్యుత్ మరియు యాంత్రిక పనులు.నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలోని కమ్మవారిపాలెం వద్ద మంగళ వాగుపై కల్వర్టు, రిటైనింగ్ వాల్ నిర్మాణం.విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.వాంబే కాలనీ, 60వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.విజయవాడ 11వ డివిజన్లోనిౠడు కాలనీ నుంచి గురునానక్ కాలనీ రోడ్డు వరకు పైప్లైన్ ఏర్పాటు.ఆటోనగర్ జూూ= నుంచి గురునానక్ కాలనీ రోడ్డు వరకు పైప్లైన్ ఏర్పాటు.నందిగామ మండలం మునగచెర్ల గ్రామంలో గ్రావిటీ మెయిన్ పైప్లైన్, 40 ఖూ సంప్ ఏర్పాటు.తిరువూరు 17వ వార్డులోని కమ్యూనిటీ హాల్లో మీా గ్రిల్స్, గ్లాస్ ఇంటీరియర్, సీలింగ్, ఫ్లోర్ మరియు వాల్ టైల్స్ పనులు.ఎ.కొండూరు మండలం గొల్లమండల గ్రామంలో మామిళ్ల వాగుపై 1000 మి.మీ. వ్యాసం కలిగిన రెండు వెంట్ల పైప్ కల్వర్టుల నిర్మాణం.విజయవాడలోని బెజవాడ బార్ అసోసియేషన్ సిటీ సివిల్ కోర్ట్ కాంప్లెక్స్లో మహిళా బార్ అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధుల కేటాయింపు.జగ్గయ్యపేట మండలం బాలుసుపాడు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.మల్కాపురం గ్రామంలోని ఎస్సీ శ్మశానవాటికలో అభివృద్ధి పనులు.2026--27లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా పలు పనులను ఎంపీ ప్రతిపాదించారు. పెనుగంచిప్రోలు మండలంలోని ఎస్సీ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం. అనిగండ్లపాడు ఎస్సీ కాలనీలో స్లాబ్ కల్వర్టు నిర్మాణం.

నందిగామ మండలం మగల్లు గ్రామంలోని ఎస్సీ శ్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణం.వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో సంప్వెల్ నుంచి రామరాజు చెరువు వరకు సీసీ డ్రెయిన్ నిర్మాణం.మక్కపేట గ్రామంలో రామరాజు చెరువు సమీపంలో కల్వర్టు నిర్మాణం.చుక్కపల్లి నాగేశ్వరరావు ఇంటి నుంచి రామరాజు చెరువు వరకు సీసీ డ్రెయిన్ నిర్మాణం.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి ప్రజా ధనంతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో ఎంపీ నిరంతరం సమన్వయం చేస్తున్నారు.మంజూరైన నిధులు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే విధంగా వినియోగించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, విజయవాడ పార్లమెంట్ లోని ప్రతి ప్రాంతానికి సమాన ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ప్రజల నుంచి వచ్చే స్థానిక సమస్యలు, అవసరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అందుబాటులో ఉన్న ఎంపీ లాడ్స్ నిధులతో సాధ్యమైనంత మేరకు అభివృద్ధి పనులను చేపడతామని ఆయన పేర్కొన్నారు.విజయవాడ పార్లమెంట్ ను మరింత అభివృద్ధి చెందిన, మెరుగైన మౌలిక వసతులు కలిగిన పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు.

# రైతుకు 9 గంటల కరెంటు ఎక్కడ

**రాప్తాడు నియోజకవర్గంలో 3 గంటలకు మించి సరఫరా చేయడం లేదు**

**ఈ 3 గంటల సరఫరాతో పంటలు ఎలా కాపాడాలి**

**రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

**రైతుల పంటలను కాపాడేందుకు కనీసం 7 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలి**

**రాప్తాడు మండలం హంపాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ధర్నా**



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 08 నేటి శుభోదయ : విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది.. సరఫరా ఎందుకు పెరగడం లేదు? జూలై 15న విద్యుత్ డిమాండ్ 285 మిలియన్ యూనిట్లు.. రోజువారీ సగటు 269 మిలియన్ యూనిట్లుగా ఉంది. డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా పెంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడంతో ఉత్పత్తి తగ్గుతోంది.విద్యుత్ కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు 9 గంటల విద్యుత్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాప్తాడు నియోజకవర్గంలో 9 గంటలకు బదులు కేవలం 3 గంటలే కరెంటు ఇస్తున్నారు. కనీసం 7 గంటలైనా తగ్గకుండా విద్యుత్ సరఫరా చేయాలి.విద్యుత్ ఉత్పత్తి చేసుకోలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది. విద్యుత్ కొనుగోలు చేసేందుకు కూడా డబ్బులు లేవని ప్రభుత్వ పెద్దలే చెబుతున్నారు.రైతుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో విద్యుత్ సరఫరానే చెబుతోంది రైతులను ప్రభుత్వం చులకనగా చూస్తోంది. అమరావతి నిర్మాణానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీని వెనుక పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోంది. మరి రైతు కష్టాలపై ఎందుకు స్పందించడం లేదు?. రైతు భరోసా కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి.. బకాయిలు ఎందుకు చెల్లించడం లేదు?. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటాగా రావాల్సిన రూ.14 వేల సాయం కూడా రైతులకు ఇంకా పూర్తిగా అందలేదు. ఈ ఏడాదికి సంబంధించి కూడా రూ.9 వేల వరకు పెండింగ్‌లో ఉంది.ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సింది పోయి రాజకీయాలతో కాలయాపన చేస్తున్నారు. పనికిమాలిన అంశాలతో ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు మానుకోవాలి.ఇప్పటికే వేలాది ఎకరాల్లో పంటలు సాగు చేశారు.. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతే రైతుల పరిస్థితి ఏంటి జిల్లా విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెంచాలి.



# ఈనెల 25న గ్రామీణ వైద్యుల యాక్షన్ కమిటీ సారథ్యంలో ఒంగోలు లో మహాసభ

**-తొండపు దశరథ జనార్ధన్ ని సాదరంగా ఆహ్వానించిన ఎఫ్ ఎఫ్ ఎం పి ఏ పి నాయకులు.**



గుడివాడ, సెప్టెంబర్ 8 నేటి శుభోదయ: గ్రామీణ వైద్యుల యాక్షన్ కమిటీ సారథ్యంలో ఈనెల 25 వ తేదీన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలులో మహాసభ నిర్వహించనున్నట్టు నాయకులు తెలిపారు. మూడు ఫెడరేషన్లలో ఒక ఫెడరేషన్ ఎఫ్ ఎఫ్ ఎం పి ఏ ఏ పి ఆధ్వర్యంలో జేఏసీ గౌరవాధ్యక్షుడు తొండపు దశరథ జనార్ధన్ ను ఆహ్వానించారు. విజయవాడ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జేఏసీ గౌరవ సలహాదారు లంకదాసరి ప్రసాద రావు నేతృత్వంలో ఫెడరేషన్ అధ్యక్షుడు యామర్తి నాగేశ్వరరావు సమావేశ వివరాలు చెప్పి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, ఎం కృష్ణారెడ్డి, ఎస్ కే మస్తాన్ వలి, సాగిరాజు ఉదయ భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

# "ఉత్కృష్ట సేవా పథకం అందుకున్న కానిస్టేబుల్స్ శ్రావణ్"




తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 8 (నేటి- శుభోదయ)పశ్చిమగోదావరి జిల్లాలో గడిచిన 15 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో మచ్చలేని వ్యక్తిత్వానికి, సేవకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ స్థాయి పురస్కారాన్ని తాళ్ల ముదునూరు పాడుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్ అందుకున్నాడు. వివరాల్లోకి వెళితే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అందించే ప్రతిష్టాత్మకమైన ఉత్కృష్ట సేవా పథకం 2025 ను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఐపీఎస్ చేతుల మీదగా శ్రావణ్ కుమార్ స్వీకరించాడు. అంకితభావంతో పనిచేసే యువతకు ప్రోత్సాహకంగా ఇచ్చిన ఈ సేవా పథకం ఎంతో మరపురానిదని, అందుకు సహకరించిన కుటుంబసభ్యులకు, ఉన్నతాధికారులకు, సహచార సిబ్బందికి శ్రావణ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# బూరుగుపూడిలో నవ్య ఆర్గానిక్స్ - కోనసీమ రుచులు' కర్రీ పాయింట్' ను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.



కోరుకొండ, సెప్టెంబర్ 8, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "నవ్య ఆర్గానిక్స్ - కోనసీమ రుచులు" కర్రీ పాయింట్‌ను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... నేటి రోజుల్లో ప్రజల ఆరోగ్యానికి ఆర్గానిక్ (సేంద్రీయ) ఆహార పదార్థాలు ఎంతో మేలు చేస్తాయని, కోనసీమ సాంప్రదాయ రుచులతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి స్వయం ఉపాధి మార్గాలను పెంపొందించుకోవడం సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 'నవ్య ఆర్గానిక్స్' నిర్వాహకులు, జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుడివాడ ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన కృష్ణా జిల్లా డీపీటిఓ వెంకటేశ్వర్లు

**-ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి:అధికారులకు డీపీటీఓ ఆదేశం**




గుడివాడ, సెప్టెంబర్ 8 నేటి శుభోదయ : కృష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారి కే.వెంకటేశ్వర్లు మంగళవారం గుడివాడ ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర--2026 అవార్డుల నేపథ్యంలో బస్టాండ్ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రయాణికులకు అందుతున్న వసతులను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు.బస్టాండ్‌లోని మరుగుదొడ్లు, ప్రయాణికులు వేచి ఉండే ప్రాంగణం, తాగునీటి ట్యాంకులు, పరిసర ప్రాంతాలను వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పర్యవేక్షించాలని డిపో అధికారులకు సూచించారు. బస్టాండ్‌కు వచ్చే ప్రతి ప్రయాణికుడికి ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే మరుగుదొడ్లు, తాగునీటి వసతులు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం డీపీటి ఓ కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, సుఖవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రయాణం అంటే కేవలం బస్సు సౌకర్యం మాత్రమే కాదని, ప్రయాణికులు బస్టాండ్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి వారికి అవసరమైన అన్ని వసతులు పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండటం కూడా ముఖ్యమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల స్ఫూర్తితో ఆర్టీసీ డిపోలు, బస్టాండ్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బస్టాండ్ పరిశుభ్రత విషయంలో అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే వేయాలని, ప్రజల సహకారంతోనే బస్టాండ్లను మరింత పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దగలమని డీపీటిఓ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, డిపో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేర్ అండ్ షేర్ హైస్కూల్ లో మోటివేషన్ క్లాసులను నిర్వహించిన మానవతా విజయవాడ శాఖ




విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):- రాజరాజేశ్వరీ పేటలోని కేర్ అండ్ షేర్ కార్పొరేషన్ హైస్కూల్ లో మానవతా విజయవాడ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మోటివేషన్ క్లాసులను మువ్వ శైలజ నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య వలన కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ విద్య జ్ఞానాన్ని ప్రజ్వలింపజేస్తుందని, మన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుందని, మన లక్ష్యాలను నిర్దేశించి వాటిని సాధించడానికి మార్గనిర్దేశం చేస్తుందని శైలజ తెలిపారు.అలాగే క్రమశిక్షణ కలిగి ఉండటం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరిస్తూ క్రమశిక్షణ అనేది మనం నిర్దేశించుకున్న లక్ష్యం వైపు చేసే నిరంతర, స్థిరమైన ప్రయత్నం. ఇది మనకు ఆత్మవిశ్వాసాన్ని, సామర్థ్యాన్ని అందించి మనల్ని శక్తివంతం చేస్తుందని అన్నారు.శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండటం వల్ల కలిగే ఉపయోగాల గురించి తెలియజేస్తూ శారీరక ఆరోగ్యం మన శారీరక సామర్థ్యాన్ని పెంపొందించి, మన ఓర్పును బలపరుస్తుందని, అదేవిధంగా, మన మానసిక ఆరోగ్యం మన నమ్మకాలను, విలువలను మరింత బలంగా సుసంపన్నం చేస్తుందని శైలజ తెలిపారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):-ప్రతి ఒక్కరు అవకాశం ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం తూర్పులోని 11వ డివిజన్ ఆటోనగర్ 100 అడుగుల రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్, బొప్పన భవకుమార్ హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ పారిశ్రామికవాడగా పేరుపొందిన ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాల్సిన అవసరం చాలా ఉందన్నారు. వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో చెట్లు కీలకమని అన్నారు. నీడను, చల్లని గాలిని కోరుకునే వారందరూ తప్పకుండా మొక్కలు నాటాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజున ఒక మొక్కను నాటాలని సూచించారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. భూమి సారవంతం కావాలన్నా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. రావి శ్రవంత్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని గద్దె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా ఛైర్మన్ అన్నే శివ నాగేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్, సభ్యులు పంచుమర్తి ప్రసాద్, సత్తిగ శివ నాగేశ్వరరావు, అబ్దుల్ కలామ్, రావి శ్రీనివాసరావు, నాదెళ్ల రాజేష్, కోనేరు రాజేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, యెర్నేని వేదవ్యాస్, కిలారు శ్రావణ్, జాస్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ అభ్యర్థులపై వైసీపీ తప్పుడు ప్రచారం

**టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**




మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబరు; 08; నేటి శుభోదయ మాచర్ల: మెగా డీఎస్సీ అభ్యర్థుల విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయకుండా జాబ్ క్యాలెండర్ల పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ నియామక ప్రక్రియను చేపట్టారని తెలిపారు. కేవలం 148 రోజుల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ తరఫున అనేక పిటిషన్లు దాఖలయ్యాయని, అయితే న్యాయస్థానాల్లో అవి నిలబడలేదని బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. యువత కష్టపడి సాధించుకున్న ఉద్యోగాలను చూసి వైసీపీ నేతలు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఆరోపించిన ఆయన.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. వెలిగొండ, ఉత్తరాంధ్ర కాలువ, పోలవరం సహా 36 కీలక ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతోందని తెలిపారు. 'సూపర్ సిక్స్' పథకాల అమలుతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు.

# బ్లాక్ మాస్క్ ప్రొటెక్షన్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఉద్యోగులు




అనంత పురం సెప్టెంబర్ 08 నేటి శుభోదయ:ఈరోజు కార్యక్రమంలో భాగంగా బ్లాక్ మాస్క్ ప్రొటెక్షన్ ప్రోగ్రామ్ని జిజిహెచ్ , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో పిహెచ్సిఎస్సీలలోని నిర్వహించారు. జిజిహెచ్ లో ,. ఏపీ జెఎసి ఏపీజిసిఎన్ఏ లీడర్లు, శ్రీదేవి, శరత్ ,వెంకట్, లావణ్య ప్రశాంతి సుజిత, రాణి, కళ, షకీరా స్టాఫ్ పాల్గొనడం జరిగిం

# అక్షరమే ఆయుధం.. జ్ఞానమే శక్తి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 08; నేటి శుభోదయ : ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించి, తద్వారా పొందిన జ్ఞానాన్ని సమాజానికి, దేశానికి పంచాలని మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, పల్నాడు జిల్లా దిశ కమిటీ సభ్యులు, శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గోవిందరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అక్షరమే ఒక ఆయుధమని, ఆ ఆయుధాన్ని సద్వినియోగం చేసుకుని సమాజంలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. వేసవి, సంక్రాంతి, దసరా సెలవుల్లో విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్లినప్పుడు నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పే బాధ్యత తీసుకోవాలని సూచించారు. తద్వారా మహానుభావులు కలలుగన్న నవభారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.నిరక్షరాస్యత కారణంగా ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి, భావితరాలు ఆ సమస్యలను ఎదుర్కోకుండా ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఒక్క సిరా చుక్క లక్షలాది మెదళ్లను కదిలించగలదని, విద్య ద్వారా జ్ఞానం పెరిగి, ఆ జ్ఞానాన్ని ఇతరులకు పంచే నైపుణ్యం అలవడుతుందని తెలిపారు.విద్యే అనేక సమస్యలకు పరిష్కార మార్గమని, విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని స్వామి వివేకానంద బోధనలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రామ్‌నాయక్, న్యాయవాది పుల్లారావు, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, పీఈటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి



విజయవాడ, సెప్టెంబర్ 8 (నేటి శుభోదయ):-ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశంలో అడ్డూరి మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉన్నప్పుడు సమన్వయంతో మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, సహకారంతో స్థానిక ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాల్లో పోటీ చేసి విజయాన్ని సాధించేలా కృషి చేయాలని నాగోతు రమేష్ పిలుపు నిచ్చారు. అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా జాతీయ, రాష్ట్ర పార్టీలు నిర్దేశించిన సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తూ పార్టీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువ కావాలని అడ్డూరి సూచించారు. ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.సమావేశంలో రాష్ట్ర కార్యాలయ ఇన్చార్జి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు ఉప్పలపాటి శ్రీనివాసరాజు, కార్యక్రమ కన్వీనర్ పాతూరి నాగభూషణం, అధికార ప్రతినిధులు సాధినేని యామినీ, రవీంద్రరెడ్డి, ఆదిశేషు, రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ భాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బయ్య, పోతంశెట్టి నాగేశ్వరరావు, లాకా వెంగళరావు యాదవ్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మ దేవర రత్నకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోలపల్లి గణేష్, పిట్టల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ జెఎసి ఆధ్వర్యంలో బ్లాక్ మాస్క్ ప్రొటెస్ట్



అనంత పురం సెప్టెంబర్ 08 నేటి శుభోదయ : ఏపీ జెఎసి, మెడికల్ అండ్ హెల్త్, ఆధ్వర్యంలో ఈరోజు 30 రోజుల కార్యచరణలో భాగంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో బ్లాక్ మాస్క్ ప్రొటెస్ట్ కార్యక్రమాన్ని స్టాఫ్ నర్స్ పారామెడికల్ స్టాఫ్ అందరు కలిసి నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏపీజిసియన్ డిస్టిక్ ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ, గవర్నమెంట్ మాకు ఇచ్చిన 30 రోజుల గడువులో మాకు గవర్నమెంట్ న్యాయం చేస్తుందని 16 సంవత్సరాల మా కలను నెరవేరేలా ఈ గవర్నమెంట్ చేస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని మా నమ్మకాన్ని ఈ గవర్నమెంట్ వోమ్ము చేయదని ఆశిస్తున్నామని చెప్పారు.. ఏపీ జేఏసీ కన్వీనర్ లావణ్య మాట్లాడుతూ, కరోనా వంటి సమయంలో ప్రాణాలకు తెగించి పోరాడేమని చెప్పారు. ఎపిజిసిసి ఎన్ని సభ్యురాలు అనిత మాట్లాడుతూ, ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న మాకు న్యాయం జరిగేలాగా గవర్నమెంట్ చూడాలని మాకు న్యాయం చేయాలని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ శరత్, ఏపీ జి సి ఎన్ ఏ వైస్ ప్రెసిడెంట్ ఎర్రిస్వామి, కెఫా సునీత, మెడికల్ అండ్ స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహశీ శ్యాంసన్ జన్మదిన వేడుకలు



గుడివాడ, సెప్టెంబర్ 8 నేటి శుభోదయ : స్నేహానికి విలువనిచ్చే వ్యక్తి, అందరితో కలిసిపోయే మనస్తత్వం ఉన్న శ్యాం సన్ పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయమని రిటైర్డ్ ఐ. ఎఫ్. ఎస్.అధికారి కాకొల్లు భస్మాకరరావు అన్నారు. మంగళవారం రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ శ్యాం సన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించిన అనంతరం మాట్లాడుతూ విధినిర్వహణలో తనదైన సేవలు అందించిన వ్యక్తని అన్నారు. పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ తన మాటలతో నవ్విస్తూ ఉంటాడన్నారు. మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. వేడుకల్లో మాజీ ఎం. పి. పి. గుత్తా చంటి,న్యాయవాది రాజేంద్రప్రసాద్, టి. డి. పి. నాయకులు వాసే మురళి, కాకరాల సురేష్,గిరి, నాగేంద్ర, సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచంలో ఎటు చూసినా వృద్ధులేనట...అసలు ఊహించగలరా ?

ప్రకృతిలో భాగం మానవాళి కూడా. అక్కడ అన్ని రకాలైన వర్గీకరణలు ఉన్నట్లుగా మానవాళిలోనూ అన్ని రకాలైన వయసు వారు ఉండాలి. అపుడే సృష్టికి అందం, ప్రపంచానికి అభివృద్ధికి అదే కీలకం. అందరూ యువత అయితే ఆవేశం తప్ప ఏమీ మిగలదు, అదే అంతా వృద్ధులు అయితే నైరాశ్యం తప్ప ఉండేది లేదు. అందుకే సమతుల్యమైన జనాభా అంటే అనుభవం కలిగిన వృద్ధులతో పాటు వేడి నెత్తురు కలిగిన యువత కూడా. ఇప్పటిదాకా అలాగే సాగుతూ వచ్చింది కానీ ఇపుడు ఆ గొలుసుకట్టు ఎక్కడో తెగిపోతోంది. ఆ వరసలో తేడా వస్తోంది. ఫలితంగా రానున్న కాలమంతా వృద్ధులదే అవుతోంది. ప్రపంచమే అతి పెద్ద వృద్ధ సమాజంగా మారబోతోంది. తలచుకుంటేనే ఇది ఒకింత కలవరం కలిగిస్తోంది. ఊహకు అందని విధంగా కూడా ఈ ఆవిష్కరణ ఉంది. కానీ ఇదే జరగబోతోంది అని పలు నివేదికలు అయితే స్పష్టం చేస్తున్నాయి.చాశ్రీంశీ =ఘుం - అధినేతలు కాదంటున్నా.. కామన్ గా కూటమి కార్యకర్తల కొట్లాట? ప్రపంచ చరిత్రలోనే తొలిసారి : ఈ విధంగా వృద్ధ సమాజం ఆవిష్కరించబడడం ప్రపంచంలోనే ఇదే తొలిసారి అని అంటున్నారు. అయిదేళ్ల చిన్నారులను మించిన విధంగా వృద్ధులు జనాభా ఉందని గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇదంతా చాలా నిశ్శబ్దంగా వేగంగా ఇపుడు జరిగిపోతుంది అని అంటున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయని అంటున్నారు. ఒక వైపు చూస్తే మానవాళి జీవన ప్రమాణాలు పెరిగాయి. అదే సమయంలోనె జననాలు తగ్గిపోతున్నాయి. ఈ రెండింటి నిష్పత్తిలో భారీ అంతరాయం వల్లనే వృద్ధులు పెరిగి యువత తగ్గిపోతున్న నేపథ్యం ఉందని అంటున్నారు. అందోళనకరమైనా కూడా : వయో వృద్ధులు ఉన్న దేశాలు అతి తొందరలోనె నూటికి తొంబైగా





ఉంటాయని అమెరికాకు చెందిన యూఎస్ సెన్సస్ బ్యూరో విడుదల చేసిన యాన్ ఏజింగ్ వరల్డ్-2025' నివేదిక వెల్లడిస్తోంది. ఈ నివేదిక ప్రకారం చూస్తే అయిదేళ్ల చిన్నారుల కంటే కూడా ప్రపంచంలో 65 ఏళ్లు పైబడిన వారు అధికంగా ఉన్నారని నమోదు అయింది. ఇక ఇదే తీరున అనేక దేశాలలో వేగంగా వృద్ధుల జనాభా పెరిగిపోతోంది అని అంటున్నారు. ఇప్పటికే ఇలా ఉంటే భవిష్యత్తులో మరింత వేగంగా వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. దాంతో ప్రపంచా దేశాలలో ఆర్థిక వృద్ధి నిలిచిపోవడమే కాకుండా అభివృద్ధి సైతం కుంటుపడుతుందని అంటున్నారు. అలాగే సామాజిక వ్యవస్థకు కూడా ఈ పరిణామం అతి పెద్ద సవాల్ గా మారనుంది అని అంటున్నారు.

ఇక యాన్ ఏజింగ్ వరల్డ్- 2025 నివేదిక ప్రకారం చూస్తే కనుక 2025 నాటికే ప్రపంచవ్యాప్తంగా 65 ఏళ్లు పైబడిన వారి సంఖ్య 85.2 కోట్లుగా ఉంది. అయితే ఇది ఉండనుండగా, 2060 నాటికి అది ఏకంగా 200 కోట్లకు చేరుకుంటుందని ఈ నివేదిక సరిగ్గానే అంచనా వేసింది. దీనిని బట్టి చూస్తే మరో మూడున్నర దశాబ్దాల నాటికి ప్రపంచ జనాభాలో దాదాపు ప్రతి ఐదుగురిలో ఒకరు వృద్ధులే ఉంటారని లెక్క తేలుతోంది. అంటే వృద్ధ సమాజమే ఎటు చూసినా కనిపిస్తుంది అన్న మాట. ఇలా ప్రపంచంలో అనేక దేశాలు తాముగా మానవ వనరులను తగ్గించేసుకుంటాయని అంటున్నారు. రెండు కీలక కారణాలు : ఎందుకు తొందరగా వృద్ధ ప్రపంచం ఆవిష్కరించబడుతోంది అంటే రెండు కారణాలను కీలకంగా ఈ నివేదిక ప్రకారం గుర్తించారు. అందులో మొదటిది ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గడం అని స్పష్టం చేస్తున్నారు. ఈ రోజున ప్రపంచం మైండ్ సెట్ ఎలా ఉంది అంటే కుటుంబాలు పెద్దవి వద్దు తక్కువ మంది పిల్లలే చాలు అన్నట్లుగా తయారైంది. ఈ విధంగా చూస్తే ప్రపంచ జనాభాలో 71 శాతానికి పైగా ప్రజలు నివసిస్తున్న దేశాలలో సంతానోత్పత్తి రేటు భారీగా పడిపోయింది. ఒక మహిళకు సగటున 2.1 జననాలు కంటే దిగువకు పడిపోయిందని చెబుతున్నారు. ఇక రెండవ కారణం చూస్తే అన్ని దేశాలలో మెరుగైన ఆరోగ్య సంరక్షణ విధానాలు అమలు అవుతున్నాయి. దాంతో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ప్రజల ఆయుర్దాయం ఒక్కసారిగా అధికం అయింది. దాంతోనే వృద్ధుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోందని నివేదిక పేర్కొంటోంది. భారత్ మీదనే ప్రభావం : ఈ విధంగా వృద్ధ సమాజం ఏర్పడితే అది అతి పెద్ద దేశాలుగా ఉన్న భారత్ చైనాల మీదనే ప్రభవాం పడుతుంది అని అంటున్నారు. అంతే కాదు అధిక వృద్ధుల పెరుగుదల కూడా ఆసియా, ఐరోపా దేశాల్లో ఎక్కువగా కనిపిస్తోంది అని అంటున్నారు. ఇక ఈ రెండు దేశాల్లోనూ ఇప్పటికే సంతానోత్పత్తి రేటు చాలా తక్కువగా ఉంది అని గణాంకాలు చెబుతున్నాయి. ఇక 2050 నాటికి ఒక్క భారత్‌లోనే 60 ఏళ్లు పైబడిన వారి జనాభా 35 కోట్లకు చేరుకుంటుందని అంచనా ఉంది. అలాగే . ఆసియా మొత్తంలో 2060 నాటికి వృద్ధుల జనాభా 120 కోట్లకు పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. కేవలం సంపన్న దేశాలకే కాకుండా ఆఫ్రికా లాంటి ఖండాల్లోనూ 2060 నాటికి వృద్ధుల సంఖ్య 249 కోట్లకు చేరుతుందని కూడా ఈ నివేదిక ప్రకారం అంచనా వేశారు. ఇలా వృద్ధులు పెరిగితే కనుక అధి దేశాల ఆర్థిక వ్యవస్థలకు పెను ముప్పుగా మారుతుందని అంటున్నారు. మానవ వనరుల కొరతకు దారి తీస్తుందని అంటున్నారు.



# బిజీ లైఫ్‌లో వ్యాయామమా?.. ఈ 7 నిమిషాల వర్కవుట్‌తో సాధ్యమే!

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో వృత్తి నిపుణులకు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం దొరకడం లేదు. సుదీర్ఘ పని గంటలు, మీటింగ్‌లు, ప్రయాణాలు, ఇంటి బాధ్యతల నడుమ వ్యాయామం కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించడం దాదాపు అసాధ్యంగా మారింది. అయితే, సమయం లేదనే కారణంతో శారీరక శ్రమను పూర్తిగా వదిలేయాల్సిన అవసరం లేదు. కేవలం కొన్ని నిమిషాల వ్యాయామం కూడా రోజంతా చురుకుగా ఉంచడానికి, ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా కేవలం 7 నిమిషాల వర్కవుట్ బిజీ షెడ్యూల్‌లో ఉన్నవారికి ఒక అద్భుతమైన మార్గం. డెస్క్ జాబ్ చేసేవారు గంటల తరబడి ఒకేచోట కూర్చోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటి వారికి ఈ చిన్నపాటి వ్యాయామం ఒక చక్కటి పరిష్కారం. 7 నిమిషాల వర్కవుట్ యొక్క అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే, వ్యాయామం చేయడానికి అడ్డుగా



ఉండే 'సమయం లేదు' అనే సాకును ఇది తొలగిస్తుంది. దీని కోసం జిమ్‌కు వెళ్లాల్సిన పని లేదు, ఖరీదైన పరికరాలు కొనుగోలు చేయాల్సిన అవసరం అంతకంటే లేదు. ఇంట్లో, ఆఫీస్‌లో చిన్న విరామం దొరికినప్పుడు లేదా ప్రయాణాల్లో హోటల్ గదిలో కూడా ఈ వ్యాయామాలను సులభంగా చేసుకోవచ్చు.

ఏమిటీ 7 నిమిషాల వర్కవుట్?

7 నిమిషాల వర్కవుట్ అంటే కొన్ని రకాల వ్యాయామాలను తక్కువ సమయంలో వేగంగా చేయడం. ఇందులో కార్డియో, శరీర బరువుతో చేసే వ్యాయామాలు, కండరాల కదలికలను మెరుగుపరిచేవి ఉంటాయి. దీనివల్ల శరీరంలోని వివిధ భాగాలకు వ్యాయామం అందుతుంది. కింద సూచించిన వ్యాయామాలను పరికరాలు లేకుండా చేయవచ్చు. ప్రతి వ్యాయామాన్ని 30 సెకన్ల పాటు చేసి, ఆ తర్వాత 15 సెకన్ల విరామం తీసుకుని తర్వాతి వ్యాయామానికి మారాలి.

1. జంపింగ్ జాక్స్: ఇది గుండె వేగాన్ని పెంచడానికి సులభమైన మార్గం. నిటారుగా నిలబడి, కాళ్లను వెడల్పుగా చాస్తూ ఏకకాలంలో చేతులను తల పైకి ఎత్తాలి. తిరిగి యథాస్థానానికి రావాలి. గెంతడం ఇబ్బందిగా అనిపిస్తే, ఒక్కో కాలును పక్కకు జరుపుతూ చేయవచ్చు.

2. బాడీ వెయిట్ స్క్వాట్స్: ఈ వ్యాయామం తొడలు, పిరుదులు, నడుము కండరాలను బలోపేతం చేస్తుంది. కాళ్లను భుజాల వెడల్పులో ఉంచి, కుర్చీలో కూర్చుంటున్నట్లుగా తుంటిని వెనక్కి నెట్టి మోకాళ్లను వంచాలి. ఛాతీని నిటారుగా ఉంచి, నెమ్మదిగా తిరిగి పైకి లేవాలి.

3. పుష్-అప్స్: ఇది ఛాతీ, భుజాలు, చేతులకు బలాన్నిస్తుంది. చేతులను భుజాల కంటే కొంచెం వెడల్పుగా నేలపై ఉంచి, శరీరాన్ని ఒకే సరళరేఖలో ఉంచాలి. ఛాతీని నేల వైపుకు దించి, తిరిగి పైకి నెట్టాలి. కొత్తగా చేసేవారు మోకాళ్లను నేలపై ఆనించి లేదా గోడ సహాయంతో చేయవచ్చు.

4. హై నీస్: ఇది మంచి కార్డియో వ్యాయామం. నిటారుగా నిలబడి, ఒక మోకాలును ఛాతీ వైపుకు పైకి లేపి, వెంటనే మరో మోకాలును పైకి లేపాలి. పరుగెడుతున్నట్లుగా వేగంగా చేయవచ్చు. నెమ్మదిగా చేయాలనుకుంటే మార్చింగ్ లాగా చేయవచ్చు.

5. రివర్స్ లంజెస్: కాళ్లకు బలాన్నివ్వడంతో పాటు శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుంది. నిటారుగా నిలబడి, ఒక కాలును వెనక్కి వేసి, రెండు మోకాళ్లు సౌకర్యవంతంగా వంగే వరకు శరీరాన్ని కిందకు దించాలి. ముందు కాలిపై బరువు వేసి తిరిగి పైకి లేచి, మరో కాలితో చేయాలి.

6. ప్లాంక్: పొట్ట, నడుము కండరాలను బలోపేతం చేయడానికి ఇది ఒక అద్భుతమైన వ్యాయామం. మోచేతులను నేలపై ఆనించి, కాళ్లను వెనక్కి చాపి శరీరాన్ని భుజాల నుంచి మడమల వరకు ఒకే సరళరేఖలో ఉంచాలి. పొట్ట కండరాలను బిగబట్టి ఆ స్థితిలో ఉండాలి.

7. గ్లూట్ బ్రిడ్జెస్: ఇది పిరుదుల కండరాలను లక్ష్యంగా చేసుకుంటుంది. వెల్లకిలా పడుకుని, మోకాళ్లను వంచి పాదాలను నేలపై ఉంచాలి. పాదాలతో నేలను నొక్కుతూ తుంటిని పైకి లేపాలి. కొద్దిసేపు ఆగి, నెమ్మదిగా కిందకు దించాలి.

రోజువారీ జీవితంలో ఎలా చేర్చాలి?

మీకు వీలైన సమయంలో ఈ 7 నిమిషాల వర్కవుట్‌ను రోజూ చేయడం ముఖ్యం. ఉదయం పనికి వెళ్లే ముందు, మధ్యాహ్నం భోజన విరామంలో లేదా సాయంత్రం పని ముగిశాక చేయవచ్చు. ఎక్కువ సేపు చేయడం కంటే, క్రమం తప్పకుండా చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి. అలవాటయ్యాక, ఈ సర్క్యూట్‌ను రెండు లేదా మూడు సార్లు పునరావృతం చేయవచ్చు. మీ షెడ్యూల్, ఫిట్‌నెస్ స్థాయికి సరిపోయేలా ఒక దినచర్యను రూపొందించుకోవడమే ఇక్కడ కీలకం.

# ఉల్లి ఘాటు, చికెన్ జోరు.. మళ్లీ పెరిగిన ఇంటి భోజనం ఖర్చు



ఆగస్టులో స్వల్పంగా పెరిగిన ఇంటి భోజనం ఖర్చు

గతేడాదితో పోలిస్తే 5 శాతం పెరిగిన నాన్-వెజ్ థాలీ ధర

ఉల్లి ధరలు 43 శాతం పెరగడమే ప్రధాన కారణమని వెల్లడి

టమాటా, బంగాళాదుంప ధరలు తగ్గడంతో కొంత ఊరట

రానున్న 2-3 నెలలు ఉల్లి ధరలు అధికంగానే ఉంటాయని అంచనా

సామాన్యుడి వంటింటి బడ్జెట్‌పై ధరల భారం మరోసారి పెరిగింది. ఆగస్టు నెలలో గృహావసర భోజనం ఖర్చులు స్వల్పంగా పెరిగినట్లు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ 'క్రిసిల్' తన తాజా నివేదికలో వెల్లడించింది. ముఖ్యంగా ఉల్లిపాయలు, వంట నూనెలు, బ్రాయిలర్ చికెన్ ధరలు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. క్రిసిల్ 'రోటీ రైస్ రేట్' నివేదిక ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే శాకాహార భోజనం (వెజ్ థాలీ) ధర 1 శాతం పెరిగి రూ. 29.5కి చేరింది. అదే సమయంలో, మాంసాహార భోజనం (నాన్-వెజ్ థాలీ) ధర 5 శాతం పెరిగి రూ. 57.5కు చేరింది. అయితే, జూలై నెలతో పోల్చితే నాన్-వెజ్ థాలీ ధర 1 శాతం తగ్గడం గమనార్హం. ఈ ధరల పెరుగుదలకు ప్రధానంగా ఉల్లి ధరలు ఏకంగా 43 శాతం మేర పెరగడమే ముఖ్య కారణం. మార్చి-ఏప్రిల్ నెలల్లో మహారాష్ట్రలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల ప్రభావంతో సరఫరా తగ్గి ఉల్లి ధర కిలోకు రూ. 40కి చేరింది. వీటికి తోడు వంట నూనెల ధరలు 11 శాతం, ఎల్‌పీజీ ధరలు 10 శాతం, బ్రాయిలర్ చికెన్ ధరలు 10 శాతం మేర పెరిగాయి. నాన్-వెజ్ థాలీ ప్రియం కావడంలో చికెన్ ధరల పెరుగుదల కీలక పాత్ర పోషించింది. మరోవైపు బంగాళాదుంపల ధరలు 12 శాతం, టమాటా ధరలు 28 శాతం మేర తగ్గడంతో వెజ్ థాలీ ధరలు మరింత పెరగకుండా కొంతమేర అదుపులో ఉన్నాయి. ఇక జూలై నెలతో పోలిస్తే, శ్రావణ మాసం కారణంగా చికెన్ వినియోగం తగ్గి బ్రాయిలర్ ధరలు 4 శాతం మేర క్షీణించాయి. దీంతో నాన్-వెజ్ థాలీ ధరలో స్వల్ప తగ్గుదల కనిపించింది. అయితే, రబీ పంట సరఫరా తగ్గడం, ఖరీఫ్ పంట రాక ఆలస్యం కావడం వల్ల రాబోయే రెండు మూడు నెలల పాటు ఉల్లి ధరలు అధికంగానే ఉండే అవకాశం ఉందని క్రిసిల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ పుషన్ శర్మ అంచనా వేశారు.

# 'లింఫాటిక్ వాకింగ్'.. ఏంటీ వైరల్ వెల్‌నెస్ ట్రెండ్? ఎలాంటి ప్రయోజనాలుంటాయి?

ఇది సాధారణ నడకకు కొన్ని మార్పులు జోడించే విధానం

నిటారుగా ఉండి చురుగ్గా నడవాలని నిపుణుల సూచన

చేతుల సహజ కదలికలు, లోతైన శ్వాసకు ప్రాధాన్యం

ఎక్కువసేపు కూర్చునేవారికి క్రమం తప్పని నడక ఉపయోగకరం

లింఫాటిక్ వాకింగ్ ప్రత్యేక 'డిటాక్స్' చికిత్స కాదన్న నిపుణులు

వెల్‌నెస్ ట్రెండ్స్ రోజుకో కొత్త రూపం దాలుస్తున్నాయి. జిమ్‌కు వెళ్లాలి.. గంటల తరబడి వర్కౌట్స్ చేయాలి.. హెచ్‌ఐఐటీ, బర్పీస్ అంటూ చెమటలు పట్టించుకోవాలి అనుకునే వారికి ఇప్పుడు ఓ సింపుల్ ట్రెండ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదే 'లింఫాటిక్ వాకింగ్'. ఇందులో ప్రత్యేకమైన పరికరాలు అవసరం లేదు. తెల్లవారుజామునే లేచి నడవాల్సిన పనీ లేదు. సాధారణంగా నడుస్తూనే కొన్ని చిన్న మార్పులు చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ లింఫాటిక్ వాకింగ్ అంటే ఏంటి? నిజంగానే ఇది శరీరంలోని 'టాక్సిన్స్'ను బయటకు పంపిస్తుందా? పొట్ట ఉబ్బరం, శరీరంలో నీరు నిలవడం తగ్గుతుందా? సోషల్ మీడియాలో కనిపిస్తున్న ఈ ట్రెండ్ వెనుక నిజమెంత? తెలుసుకుందాం.



లింఫాటిక్ సిస్టమ్ అంటే ఏంటి?

మన శరీరంలో అదనంగా చేరిన ద్రవాన్ని తిరిగి రక్తప్రసరణలోకి పంపడంలో లింఫాటిక్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక వ్యవస్థలోనూ ఇది ముఖ్యమైన భాగం. దీనికి గుండెలా ఒక ప్రత్యేకమైన కేంద్ర పంపు ఉండదు. కండరాల కదలికలు, శ్వాసతో ఏర్పడే ఒత్తిడి మార్పులు లింఫ్ ద్రవం కదలడానికి సహాయపడతాయి. అందుకే నడకలో కాళ్ల కండరాలు పనిచేయడం లింఫ్ ద్రవం కదలికకు సహాయపడొచ్చని నిపుణులు చెబుతున్నారు. లింఫాటిక్ వాకింగ్ పేరుతో కొత్త వ్యాయామం వచ్చినట్లు కనిపించినా.. వాస్తవానికి ఇది సాధారణ నడకకు కొన్ని చిన్న మార్పులు జోడించిన విధానమే.

ఎలా నడవాలి?

నడిచేటప్పుడు శరీరాన్ని నిటారుగా ఉంచాలి. వేగం మరీ ఎక్కువగా కాకుండా.. సౌకర్యంగా, కాస్త చురుగ్గా నడవాలి. చేతులను సహజంగా ఊపుతూ నడవాలి. ఫోన్ చూస్తూ తల వంచి, భుజాలు ముందుకు వంచుకుని నడవడం కాకుండా శరీర కదలికలపై దృష్టి పెట్టాలి. దీనికి లోతైన, డయాఫ్రాగ్మాటిక్ శ్వాసను జోడించవచ్చు. డయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్ శ్వాసను మరింత సమర్థంగా తీసుకోవడంలో సహాయపడుతుంది.

## ప్రయోజనాలు నిజమేనా?

నడక వల్ల కండరాలు పనిచేస్తాయి. ఎక్కువసేపు కూర్చునే జీవనశైలికి ఇది మంచి ప్రత్యామ్నాయం. కాళ్ల కండరాల కదలిక రక్తప్రసరణకు సహాయపడుతుంది. లింఫాటిక్ వ్యవస్థలో ద్రవం కదలికకూ శారీరక కదలిక ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చునే వారు క్రమం తప్పకుండా నడవడం ప్రయోజనకరమే. లింఫెడీమా వంటి సమస్యల్లోనూ వ్యాయామం చికిత్సలో భాగంగా ఉపయోగపడుతుంది. అయితే సోషల్ మీడియాలో చెప్పినట్లుగా లింఫాటిక్ వాకింగ్ ఏదో ప్రత్యేకమైన 'డిటాక్స్ ట్రీట్‌మెంట్' అని భావించాల్సిన అవసరం లేదు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ లింఫ్ డ్రైనేజ్ కోసం ప్రత్యేకంగా ఈ విధానాన్ని పాటించాల్సిన అవసరం లేదని నిపుణుల అభిప్రాయం. అలాగే బరువు తగ్గడానికి ఇది ఏదైనా రహస్య మార్గం కాదు.

మరి ఎవరికి ఉపయోగం?

ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు చేసేవారు, ఎక్కువసేపు ప్రయాణించే వారు, తీవ్రమైన వ్యాయామాలు చేయలేని వారు క్రమం తప్పకుండా నడవడంపై దృష్టి పెట్టవచ్చు. అయితే లింఫెడీమా, లింఫ్ నోడ్స్ తొలగింపు లేదా దెబ్బతినడం, లింఫాటిక్ డ్రైనేజ్‌లో సమస్యలు ఉన్నవారు మాత్రం వైద్యుల సూచనతో వ్యాయామం చేయడం మంచిది. అన్నింటికంటే ముఖ్యంగా.. లింఫాటిక్ వాకింగ్ పేరుతో ప్రత్యేకంగా ఏదో చేయాల్సిన అవసరం లేదు. కదలకుండా కూర్చోవడం కంటే క్రమం తప్పకుండా నడవడమే అసలు విషయం. ఒక్కసారిగా అతిగా నడవడం లేదా శరీర సామర్థ్యానికి మించి వ్యాయామం చేయడం వల్ల అలసట, కండరాల నొప్పులు, తల తిరగడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి నెమ్మదిగా మొదలుపెట్టి క్రమంగా పెంచడం మంచిది.

## ప్రధాని మోదీ పర్యటనకు ముందు కలకలం



ముంబై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబై పర్యటన సందర్భంగా తీవ్ర కలకలం చెలరేగింది. ప్రధాని పాల్గొనాల్సిన కార్యక్రమంలో ఇద్దరు అగంతకులు చొరబడ్డారు. పీఎంవో అధికారులమంటూ అనుమానాస్పదంగా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి తుపాకితో పాటు ఫేక్ ఐడీ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్ వేదికగా 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026' సదస్సు జరగాల్సి ఉంది. ఈ సదస్సును ప్రారంభించేందుకు ప్రధాని మోదీ రావాల్సి ఉంది. అంతకంటే ముందే రోహన్ పరేఖ్ తాను ప్రధాన మంత్రి కార్యాలయ అధికారినంటూ ఆ ఈవెంట్‌కు వచ్చారు. తనిఖీల్లో భాగంగా అతని వద్ద నకిలీ పీఎంవో ఐడీ కార్డుతో పాటు తుపాకీ లభించడంతో భద్రతా బలగాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. అతనితో పాటు ఉన్న సెక్యూరిటీ గార్డును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తీవ్రత దృష్ట్యా ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల మొబైల్ ఫోన్లు, గుర్తింపు పత్రాలను పరిశీలిస్తున్నారు.తుపాకులతో, నకిలీ ఐడీలతో నేరుగా ప్రధాని మోదీ హాజరు కావాల్సిన కార్యక్రమానికి ఎందుకు వచ్చారనే అంశంపై లోతుగా విచారణ జరుపుతున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన వార్షిక ఫిన్‌టెక్ సదస్సులలో ఒకటైన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026'ను ముంబైలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటన వేళ జరిగిన ఈ భద్రతా లోపం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

## 'టెట్' లేకుండా టీచర్లను నియమించొద్దు: సుప్రీంకోర్టు



ఢిల్లీ: అర్హత లేని టీచర్లతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, 'టెట్' లాంటి నిర్దేశిత అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించొద్దని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం పేర్కొంది. అర్హత లేని టీచర్ల నియామకంపై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఆదేశాలిచ్చింది. అస్సాం టీచర్ రిక్రూట్మెంట్ కేసులో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. టీచర్ల రిక్రూట్మెంట్‌పై సమీక్ష చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సరైనటువంటి విద్యార్హతలు లేకుండా టీచర్ల నియామకం చేపట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది.

### అర్హత లేని టీచర్ల నియామకంపై సుప్రీంకోర్టు స్టే

విద్యాహక్కు చట్టం, ఎన్‌సీటీఈ, యూజీసీ చట్టం కింద నిర్దేశించిన అర్హతలు లేని వారిని పాఠశాలు, కళాశాలల్లో బోధకులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అర్హత లేని టీచర్లతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, టెట్ లాంటి నిర్దేశిత అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించొద్దని సూచించింది. పోటీతో కూడిన నియామక ప్రక్రియ లేకుండా ఉపాధ్యాయ నియామకాలు జరగకూడదని వ్యాఖ్యానించింది. టీచర్ల ఎంపికలో న్యాయమైన, పారదర్శక విధానాలు పాటించాలని ఆదేశించింది. అస్సాం విద్యా చట్టంలోని ప్రావిన్షైజేషన్ ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలుగా మార్చడం.. రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసననం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సంస్థల్లోకి అర్హత లేని టీచర్లను అనుమతించొద్దని కోరుతూ పిటిషనర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ు

## 'టెట్ లేకుండా ఉద్యోగాలు ఎలా ఇస్తారు?'



తాడేపల్లి: డీఎస్సీలో జరిగిన అక్రమాలు, అవినీతిపై 3.30 లక్షల మంది నిరుద్యోగుల తరఫున జూన్ నెల నుంచే వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తోందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేసిన మోసాలు బయటపడటంతో సమాధానం చెప్పలేక ఇద్దరు ఐఏఎస్ అధికారులను ముందుకు నెట్టి అబద్ధాలు చెప్పిస్తున్నారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. స్పోర్ట్స్ కోటా అక్రమాలలో శాప్ పాత్ర ఉందని, అధికారుల ప్రెస్‌మీట్‌లో మీడియాను బెదిరించినట్లు ఉందన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన చంద్రశేఖర్ రెడ్డి. విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి, డీఎస్సీ కన్వీనర్, శాప్ చైర్మన్ చేసిన తప్పులను అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ అక్రమాలన్నింటిపై విచారణ జరిపి తప్పులను తేల్చాల్సిన రోజు అధికారులకు వస్తుంది. స్పోర్ట్స్ డీఎస్సీ, మెగా డీఎస్సీల్లో టెట్ నిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా తుంగలో తొక్కారు. ఈడిగ ప్రభాకర్‌కు టెట్ అర్హత లేదని స్వయంగా అతనే ఒప్పుకున్నా, 2018లో 77 మార్కులు వచ్చాయని పీపీటీ ద్వారా అబద్ధపు ప్రచారం చేశారు. ఎస్జీటీ పోస్టుకు పేపర్ వన్-ఏ అవసరమైతే, స్పెషల్ స్కూల్స్‌కు వర్తించే పేపర్ టు-బి మార్కులను చూపించి కమిషనర్ ప్రజలను తప్పుదారి పట్టించారు. ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ పరిశీలిస్తే ఎక్కడా ప్రభాకర్‌కు పేపర్ టు-బి రాసిన దాఖలాలు లేవు. డీఎస్సీ ప్రక్రియ ముగిసిన తర్వాత 2025లో జరిగిన టెట్ పరీక్షను ప్రభాకర్ ఎందుకు రాయాల్సి వచ్చిందో అధికారులు సమాధానం చెప్పాలి. జే ఉషా స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్‌కు దరఖాస్తు చేసుకుంటే, ఆమెకు ఏకంగా స్కూల్ అసిస్టెంట్ తెలుగు పోస్టు కేటాయించారు. 2017 తర్వాత లాంగ్వేజ్‌లకు ప్రత్యేకంగా టెట్ పాస్ కావాలన్న నోటిఫికేషన్ నిబంధనలను ఉల్లంఘించి ఉషాకు పోస్టు ఇచ్చారు. రాజ్ కుమార్ అనే వ్యక్తికి అర్హత లేకపోయినా, డీఎస్సీ రాయకపోయినా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉద్యోగం కట్టబెట్టారు. తప్పులను ప్రశ్నిస్తున్న మీడియాకు, అభ్యర్థులకు వార్నింగులు ఇస్తూ అక్రమ కేసులు పెడతామని శాప్ ఎండీ బెదిరిస్తున్నారు. జూడో క్రీడలో జరిగిన ఘోరమైన అవకతవకలను రెండు అసోసియేషన్ల మధ్య గొడవగా చిత్రీకరించి తప్పించుకోవాలని చూస్తున్నారు. 2025 సెప్టెంబర్‌లోనే రిక్రూట్‌మెంట్ ముగిస్తే, 2026 జూన్‌లో వెబ్‌సైట్ ద్వారా సర్టిఫికెట్లను అక్రమంగా మార్చేశారు. పెద్దాడ అప్పలరాజుకు తన తమ్ముడి సర్టిఫికెట్‌తో ఉద్యోగం ఇచ్చిన విషయం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బట్టబయలైంది. ఆర్చరీ, కబడ్డీ అభ్యర్థుల సర్టిఫికెట్లు, విజయాల వివరాలను కూడా అధికారులు నిస్సిగ్గుగా ట్యాంపరింగ్ చేశారు. ఎమ్మెల్యే పూనా రవికుమార్ సంతకాలతో ఇచ్చిన సర్టిఫికెట్లను చెల్లుబాటు చేయడానికి నకిలీ ఆథరైజేషన్ లెటర్లను సృష్టిస్తున్నారు. జీవో నెంబర్ 4, 47 ప్రకారం సెక్రటరీ లేదా జనరల్ సెక్రటరీ మాత్రమే సంతకం చేయాలన్న రూల్ ఉంటే గౌరవ అధ్యక్షుడి సంతకాలను ఎలా ఆమోదిస్తారు. 2018 నోటిఫికేషన్ ప్రకారం స్పోర్ట్స్ పర్సన్లకు గ్రౌండ్ పెర్ఫార్మెన్స్‌కు 20 శాతం వెయిటేజీ మార్కులు ఇచ్చే నిబంధనను ఎందుకు రద్దు చేశారు. జిల్లా స్థాయిలో డీఎస్‌డీవోల ద్వారా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసే పద్ధతిని పూర్తిగా తొలగించి శాప్‌లో కూర్చుని అక్రమాలకు పాల్పడ్డారు. కలెక్టర్లు, డీఈవోల ఆధ్వర్యంలో జరగాల్సిన 1:1 సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తిగా ఎత్తేసి నియామక పత్రాలు ఇచ్చారు. అభ్యర్థులు పెట్టుకున్న గ్రీవెన్స్‌లను కనీసం పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కోర్టు ఆదేశాలు ఇచ్చినా, శాప్ లేఖలు రాసినా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అర్హులకు న్యాయం చేయకుండా తొక్కిపెట్టింది. కోర్టు ఆదేశాలు ఉన్న 100 జెన్యూన్ కేసులను స్వయంగా తీసుకొస్తాం, గ్రీవెన్స్ ద్వారా బాధితులకు న్యాయం చేసే దమ్ము ప్రభుత్వానికి ఉందా?' ప్రశ్నించారు.

# క్విక్ కామర్స్‌లో సొంత బ్రాండ్ల జోరు

**సేల్స్‌లో ప్రైవేట్ లేబుల్స్ వాటా రెట్టింపు**

**కస్టమర్‌ను నిలబెట్టుకునేందుకు కంపెనీల వ్యూహం**

**స్టేపుల్స్ నుంచి ప్రీమియం ఫుడ్స్, ఫ్రెష్ ప్రొడక్ట్స్ వరకు విస్తరణ**

**16 శాతానికి పెరిగిన ప్రైవేట్ లేబుల్స్ వాటా**

**35 నుంచి 45 శాతం వరకు మార్జిన్లు**

**థర్డ్ పార్టీ బ్రాండ్లతో పోలిస్తే దాదాపు రెట్టింపు**




క్విక్ కామర్స్‌లో పోటీ ఇప్పుడు వేగంగా డెలివరీ చేయడానికే పరిమితం కావడం లేదు. ఎక్కువ మార్జిన్లు, ధరలపై నియంత్రణ, సరుకుల లభ్యత, కస్టమర్‌ను తమ ప్లాట్‌ఫామ్‌లోనే కొనసాగించడం కోసం సంస్థలు సొంత బ్రాండ్లపై దృష్టి పెడుతున్నాయి. దీంతో క్విక్ కామర్స్ విక్రయాల్లో ప్రైవేటు లేబుల్స్ వాటా గణనీయంగా పెరుగుతోంది. 2025లో ప్రారంభంలో 6 శాతం ఉన్న వాటా ప్రస్తుతం 16 శాతానికి చేరినట్లు పరిశ్రమ వర్గాల అంచనా.

### స్టేపుల్స్ నుంచే శ్రీకారం

సొంత బ్రాండ్ల విస్తరణకు ముందుగా పప్పులు, బియ్యం, పిండి, నూనెలు వంటి రోజువారీ నిత్యావసరాలనే (స్టేపుల్ ఫుడ్)క్విక్ కామర్స్ కంపెనీలు ఎంచుకుంటున్నాయి. తర్వాత ప్రీమియం స్నాక్స్, కూల్‌డ్రింక్స్, డ్రైఫ్రూట్స్, వెజిటబుల్స్ విభాగాల్లోకి అడుగుపెడుతున్నాయి. టాటా గ్రూప్‌నకు చెందిన బిగ్ బాస్కెట్ ఈవిషయంలో పోటీ కంపెనీలకన్నా ముందుంది. ప్రైవేట్‌లేబుల్స్ మొత్తం ఆదాయంలో దాదాపు 35 శాతం వాటాను బిగ్‌బాస్కెట్ కలిగి ఉంది. బీబీ పాపులర్, బీబీ రాయల్, బీబీ హోమ్, ఫ్రెషో వంటి బ్రాండ్లు విభిన్న విభాగాల్లో దూసుకుపోతున్నాయి.

### ఇన్‌స్టామార్ట్ జోరు

క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ సొంత బ్రాండ్ల విషయంలో చాలా దూకుడుగా వ్యవహరిస్తోంది. సుప్రీమ్ హార్వెస్ట్ బ్రాండ్‌ను 2022లో ప్రారంభించింది. ప్రస్తుతం ఇన్‌స్టామార్ట్‌లో విక్రయించే స్టేపుల్స్‌లో దీని వాటా 25 శాతం. ఏడాది క్రితం ఇది 18 శాతమే. ఉరద్ దాల్ (మినపప్పు) అమ్మకాల్లో సుప్రీమ్ హార్వెస్ట్ వాటా 28 శాతం పైగానే. మైదాలో 51 శాతం, రైస్‌ఫ్లోర్‌లో 58 శాతం వాటా ఉంది. జెప్టోకు చెందిన డైలీ గుడ్ కూడా స్టేపుల్స్‌లో 14 శాతం వాటా సాధించింది. ఉరద్ దాల్, పల్లీలు, కిస్మిస్ విక్రయాలు ఈ బ్రాండ్ నుంచే వస్తున్నాయి. సోయాబీన్ నూనెల్లో 16 శాతం, సన్‌ఫ్లవర్ ఆయిల్ అమ్మకాల్లో డైలీ గుడ్ 5 శాతం వాటా సాధించింది.

### ఆచితూచి వ్యవహరిస్తున్న బ్లింకిట్

ఎటర్నల్ (జొమాటో)కు చెందిన బ్లింకిట్ ప్రైవేట్ లేబుల్ 'హోల్ ఫార్మ్' మాత్రం కొంత నియంత్రిత విధానాన్ని అనుసరిస్తోంది. వినియోగదారులు బ్రాండ్ గురించి పెద్దగా పట్టించుకోని మిల్లెట్స్, ప్రత్యేక స్టేపుల్స్ వంటి విభాగాలపై మాత్రమే దృష్టి పెట్టింది. బార్లీ, వైట్ మటర్ అమ్మకాల్లో హోల్‌ఫార్మ్ 62 శాతం వాటా సాధించింది. అయితే పప్పులు, డ్రైఫ్రూట్స్ విభాగాల్లో దీని ఉనికి పరిమితంగానే ఉంది. కస్టమర్లకు ఎక్కువ రకాల ఉత్పత్తులను యాప్ ద్వారా అందుబాటులో ఉంచడానికే బ్లింకిట్ ప్రాధాన్యం ఇస్తోంది.

### రెట్టింపు మార్జిన్లే కీలకం

సొంత బ్రాండ్లపై క్విక్ కామర్స్ సంస్థలకు ఎందుకు ఆసక్తి అంటే అధిక లాభాలే..కంపెనీలకు స్టేపుల్స్‌లో ప్రైవేట్ లేబుల్స్ ద్వారా 15 నుంచి 25 శాతం మార్జిన్లు వస్తున్నాయి. థర్డ్ పార్టీ బ్రాండ్లతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు. అదే సమయంలో తక్కువ ధరలతో కస్టమర్లను ఆకర్షించి భారీ విక్రయాలు సాధించే వ్యూహాన్ని కూడా ఇవి అనుసరిస్తున్నాయి. సుప్రీమ్ హార్వెస్ట్ చనా దాల్ కేటగిరీ సగటు ధర కంటే దాదాపు 30 శాతం తక్కువగా ఉంటుంది. డైలీగుడ్ మస్టర్డ్ ఆయిల్ థర్డ్ పార్టీ బ్రాండ్ కన్నా 37 శాతం తక్కువ ధరకు, హోల్‌ఫార్మ్ రాగి పిండి 29 శాతం తక్కువ ధరకు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయి.

### స్నాక్స్, డ్రింక్స్‌లోనూ ఎంట్రీ

క్విక్ కామర్స్ కంపెనీల సొంత బ్రాండ్ల వ్యూహం అధిక విలువ కలిగిన ప్యాకేజ్డ్ ఫుడ్స్‌కు కూడా చేరింది. ఇన్‌స్టామార్ట్ ప్రీమియం బ్రాండ్ నాయిస్‌కు బెవరేజెస్‌లో 7 శాతం వాటా, స్నాక్స్‌లో 5.5 శాతం వాటా సాధించింది.46కు పైగా కేటగిరీల్లో ఈ బ్రాండ్ విస్తరించింది. ప్రస్తుతం ఇన్‌స్టామార్ట్‌లో వచ్చే ప్రతి 10 కస్టమర్ బాస్కెట్లలో ఒకదానిలో నాయిస్ ఉత్పత్తులు ఉంటున్నాయని స్విగ్గీ తెలిపింది.

### ఫ్రెష్ ఫుడ్ మరింత పెద్ద లాభం

ఫ్రెష్ ఫ్రూట్స్, కూరగాయల విభాగం సొంత బ్రాండ్లకు మరింత ఆకర్షణీయంగా మారుతోంది. ఈ విభాగంలో ప్రైవేట్ లేబుల్స్ ద్వారా 45 శాతం వరకు లాభాలు వచ్చే అవకాశం ఉంది. థర్డ్ పార్టీ విక్రేతలతో పోలిస్తే ఇది నాలుగు రెట్లు అధికం. ఇన్‌స్టామార్ట్ బెంగళూరులోని ఐదు డార్క్ స్టోర్లలో నెక్టార్ ఫ్రూట్స్, వెజిటబుల్ బ్రాండ్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ఈ పైలట్ ప్రాజెక్ట్‌తో కస్టమర్ల ఖర్చు 10 శాతం పెరిగింది. రీపర్చేజ్ రేటు 12 పాయింట్లు, ప్లాట్‌ఫామ్ రిటెన్షన్ 7 శాతం పాయింట్లు మెరుగయ్యాయి.జెప్టో కూడా ముంబై, బెంగళూరులోని ప్రీమియం ప్రాంతాల్లో హార్వెస్ట్ స్టోర్‌ను కస్టమర్లకు ఓపెన్ చేసింది.

### స్టాక్ ఉంటేనే కస్టమర్ ఉంటాడు

ప్రైవేట్ లేబుల్స్ వల్ల అధిక లాభాలే కాదు. ఇన్వెంటరీ, ధర, సరుకుల లభ్యత, ప్లాట్‌ఫామ్‌లకు నియంత్రణ లభిస్తుంది. క్విక్ కామర్స్‌లో ఒక ఉత్పత్తి అందుబాటులో లేకపోతే కస్టమర్ వెంటనే మరో యాప్ కు మారిపోయే అవకాశం ఉంటుంది. అందుకే డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి సొంత బ్రాండ్ల ద్వారా సరుకులను తగినంతగా అందుబాటులో ఉంచడం సంస్థలకు కీలకంగా మారుతోంది.

# నీతులు చెప్పే చైనాకు.. బాన్కియావో ఘోరకలి గుర్తుందా?

హిమాలయ ప్రాంతంలో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టిస్తున్న వేళ.. చైనా తీరు వివాదాస్పదంగా మారింది. ఫ్లాష్‌ఫ్లడ్స్ గురించి సమాచారం ఉన్నప్పటికీ చైనా తమను హెచ్చరించలేదని నేపాల్ ఆరోపించింది. అయితే చైనా మాత్రం ఆ ఆరోపల్ని ఖండించింది. ఇలాంటి సమయంలో ఆరోపణలు కాదని.. ఇరు దేశాలు పరస్పర సహకారంతో పనిచేయాలని.. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఉండాలని సూచించింది. దీంతో చైనా చెబుతున్న సహకార నీతుల నేపథ్యంలో గతంలో అదే గడ్డపై జరిగిన అతిపెద్ద డ్యామ్ విపత్తు మరోసారి చర్చకు వచ్చింది. బుధవారం నేపాల్‌లోని పలు జిల్లాలను ఆకస్మిక వరద ముంచెత్తింది. ఇళ్లు, దుకాణాలు, రహదారులు, వంతెనలు.. ఊర్లకు ఊళ్లే వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. టిబెట్ సరిహద్దులోని చైనా రీజియన్‌లో మంచు ఫలకాలు కూలిపోవడం వల్ల భారీగా నీరు ఒక్కసారిగా దిగువకు వచ్చిందని ఓ అంచనాకు వచ్చారు. అదే సమయంలో సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న మౌలిక వసతుల నిర్మాణాలపై కూడా నేపాల్‌లోని కొందరు నిపుణులు, జర్నలిస్టులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి హిమాలయ ప్రాంతంలో హిమానీనదాలు, హిమ సరస్సులు, కొండచరియలు, భారీ వర్షాలు, నదీ ప్రవాహాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఉండటం దిగువ దేశాలకు అత్యంత కీలకం. టిబెట్‌లో చోటుచేసుకునే ప్రకృతి పరిణామాలు నేపాల్‌లోని నదులపై తక్కువ సమయంలోనే ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే ప్రమాదకర పరిస్థితి ఏర్పడిన వెంటనే దిగువ ప్రాంతాలకు హెచ్చరికలు పంపాల్సిన అవసరం ఉంది. ఇదే విషయంలో నేపాల్ ప్రధానంగా ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### చైనా చరిత్రలో మాయని మచ్చ

నేపాల్ ఆరోపణల నేపథ్యంలో.. 1975లో చైనాలో జరిగిన బాన్కియావో డ్యామ్(దీుఱఅఖుశీ ుతీఱ్రవఎఎ) విపత్తు మళ్లీ గుర్తుకొస్తోంది. హెనాన్ ప్రావిన్స్‌లోని రు నదిపై నిర్మించిన బాన్కియావో డ్యామ్‌ను వరద నియంత్రణ, సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసం నిర్మించారు. నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే డ్యామ్, గేట్లలో పగుళ్లు కనిపించడంతో సోవియట్ ఇంజినీర్ల సాయంతో మరమ్మతులు చేపట్టారు. అయితే ఆ తర్వాత అది 'ఐరన్ డ్యామ్'గా పేరుపొందింది. కానీ 1975 ఆగస్టులో టైఫూన్ నినా కారణంగా హెనాన్‌లో ఊహించని స్థాయిలో వర్షపాతం నమోదైంది. కేవలం మూడే రోజుల్లో.. ఏడాది మొత్తంలో కురిసే వర్షపాతం రికార్డైంది.



దీంతో బాన్కియావో రిజర్వాయర్‌లోకి తీవ్ర ఉధృతిలో నీరు వచ్చి చేరింది. అయితే అప్పటికే పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది.

### ఒక రాత్రిలో 62 డ్యామ్‌లు!

1975 ఆగస్టు 8 అర్ధరాత్రి దాటిన కొద్దిసేపటికే బాన్కియావో డ్యామ్ తెగిపోయింది. భారీగా నీరు దిగువ ప్రాంతాలపైకి దూసుకొచ్చింది. బాన్కియావోకు సుమారు 32 కిలోమీటర్ల దూరంలో ఉన్న షిమాంటన్ డ్యామ్ కూడా దెబ్బతింది. అనంతరం వరుసగా అనేక చిన్న రిజర్వాయర్లు, డ్యామ్‌లు నాశనం అవుతూ వచ్చాయి. వాటిలో కొన్నింటిని వరద నీటి మళ్లింపు కోసం కావాలనే ధ్వంసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అలా మొత్తం 62 దాకా డ్యామ్‌లు నాశనం అయినట్లు తర్వాత వివిధ నివేదికలతో వెలుగులోకి వచ్చింది.

### 2 లక్షల మందికిపైనే..

ఈ విపత్తులో మృతుల సంఖ్యపై ఇప్పటికీ ఓ స్పష్టత లేదు. ఆ టైంలో చైనా మీడియా తీవ్రమైన గోప్యత ప్రదర్శించింది. అయితే వరదల కారణంగా 26 వేల మంది మరణించినట్లు 2017లో ప్రిన్స్‌టన్, సింఘువా విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం పేర్కొంది. కరువు, ఆకలి, అంటువ్యాధుల కారణంగా మరో లక్ష మందికి పైగా మరణించి ఉండొచ్చని ఆ అధ్యయనం అంచనా వేసింది. అయితే మరికొన్ని అంచనాలు మాత్రం ఆ మరణాల సంఖ్య 2.3 లక్షల వరకు ఉండొచ్చని పేర్కొన్నాయి. ఈ సంఖ్యను కొందరు చైనా నిపుణులు అంచనా వేసినట్లు హ్యూమన్ రైట్స్ వాచ్ నివేదికలు ప్రస్తావించాయి. మరణాల సంఖ్యను పక్కన పెడితే.. దాదాపు కోటి మంది ఈ విపత్తు ప్రభావానికి గురైనట్లు అంచనాలు ఉన్నాయి.

### సమాచారం ఇవ్వక.. విషాదాన్ని దాచి!

బాన్కియావో విషాదంలో చైనాపై మరో తీవ్రమైన ఆరోపణ ఉంది. హెచ్చరికలు సరిగా చేరకపోవడం, అధికారుల నిర్ణయాల్లో జాప్యం, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడం కూడా విపత్తు తీవ్రతను పెంచినట్లు తరువాతి అధ్యయనాలు వెల్లడించాయి. అటుపై ఈ విపత్తు పూర్తి స్థాయిని ప్రపంచానికి వెల్లడించలేదని పలు నివేదికలు పేర్కొన్నాయి. దీంతో డ్యామ్‌ల వైఫల్యం, ప్రాణనష్టం, సహాయక చర్యల దుస్థితి వంటి అంశాలు విస్తృతంగా బయటకు రావడానికి చాలా సంవత్సరాలే పట్టింది. ప్రస్తుతం నేపాల్--టిబెట్ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు ఈ పాత ఘటనతో ఈ పాతగాయం మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే నైతిక పాఠాలు చెప్పే చైనా.. తన పౌరుల భద్రతతో పాటు పొరుగు దేశాల ప్రజల ప్రాణాల విషయంలోనూ అదే పారదర్శకత, బాధ్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ప్రకృతి విపత్తులు సరిహద్దులు చూడవు.. అలాంటి సమయంలో సమాచారం దాచడం కంటే, ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం, సహకారంతో వ్యవహరించడమే నిజమైన మానవత్వం. గత విషాదాల నుంచి పాఠాలు నేర్చుకుని.. భవిష్యత్తు ప్రమాదాలను తగ్గించడమే ప్రతి దేశం ముందున్న అసలైన బాధ్యత.

# వాతావరణ మార్పుల ప్రభావమే!

**నేపాల్ మెరుపు వరదలపై నిపుణుల అంచనా**

**కరుగుతున్న హిమనీ నదాలు**

**వర్ష, హిమపాతాల్లో మార్పులు**

**పెరుగుతున్న రాత్రి ఉష్ణోగ్రతలు**

**అన్నీ కలిపి తరచూ ప్రకృతి విపత్తులు**



జూన్, 2013... కేదార్‌నాథ్ క్లౌడ్‌బరస్ట్. ఆరువేల మంది మృతి

ఫిబ్రవరి 2021... రిషిగంగ నందాదేవీ వద్ద మంచు అవపాతం... 200 మంది మరణం. రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టులు ధ్వంసం.

ఆగస్టు 2025... ఉత్తరకాశీలోని ధరాలి వద్ద ఖీర్ గంగాపై క్లౌడ్‌బరస్ట్... మెరుపు వరదలతో నలుగురి మరణం. యాభైమంది గల్లంతు.

తాజాగా... నేపాల్‌లో హిమనదం కుప్పకూలి మెరుపు వరదలు..

వందలాది మంది మృతి.. ఆస్తినష్టం!

హిమాలయ పర్వత ప్రాంతంలో సంభవించిన పై నాలుగు భారీ ప్రకృతి విపత్తులకు కారణం ఏమిటి? వాతావరణ మార్పులే అంటున్నారు హిమనీనదాల నిపుణుడైన మనీశ్ మెహతా. కేదార్‌నాథ్, రిషిగంగ, ధరాలి ప్రమాదాలపై దీర్ఘకాలం అధ్యయనం చేసిన ఈయన హిమాలయ పర్వత ప్రాంతాల్లో జరుగుతున్న మార్పులను, ప్రమాద ఘటనలను వేర్వేరుగా చూడలేమని స్పష్టం చేస్తున్నారు. భూతాపోన్నతి ఫలితంగా ఈ ప్రాంతంలోని చాలా హిమనీనదాల కుంచించుకుపోతున్నాయి అన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే దీనివల్ల ఒక ప్రమాదముంది. మంచు, నీటితో కూడిన ప్రాంతం తగ్గిపోవడం వల్ల అడుగున వదులుగా ఉండే మట్టి, రాళ్లు, శిథిలాలు అలాగే ఉండిపోతున్నాయి. ఇంకోలా చెప్పాలంటే ఈ ప్రాంతాల్లో నేల స్థిరంగా ఉండదు. ఎప్పుడైనా ఆకస్మాత్తుగా భారీ వర్షాలు పడినా, పెద్ద మొత్తంలో మంచు కరిగినా ఈ మట్టి, రాళ్లు చాలా సులువుగా వాలు ఉన్నవైపు వెళ్లిపోతాయి. అతితక్కువ కాలంలో ఎక్కువ వర్షం కురిస్తే వదులుగా ఉన్న మట్టి, రాతిప్రాంతం త్వరగా నీటితో నిండిపోయి అకస్మాత్తుగా కిందివైపుకు కదులుతాయని, ఇది కాస్తా కొండచెరియలు విరిగిపడేందుకు లేదా రాతి శిథిలాలు దొర్లేందుకు కారణమవుతాయని ఆయన వివరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఎత్తైన పర్వతప్రాంతాల్లో గడ్డకట్టిన మంచు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటూ ఉంటాయని, దీనివల్ల అక్కడ తాత్కాలికంగా ఒక డ్యామ్ లాంటి నిర్మాణం ఏర్పడుతుందని చెప్పారు. ఈ తాత్కాలిక అడ్డుగోడ పగిలిపోతే అప్పటివరకూ అక్కడకు చేరిన నీరు, మంచు ఒక్కసారిగా చాలా వేగంగా దిగువ ప్రాంతాలవైపు ప్రయాణిస్తాయని తెలిపారు. కేదార్‌నాథ్‌సహా మిగిలిన చోట్ల వచ్చిన విపత్తుల్లోనూ నీటితోపాటు భారీ బండరాళ్లు కూడా దొర్లుకుంటూ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నీరు మాత్రమే ప్రవహిస్తే పుట్టే శక్తికంటే ఇలా రాళ్లతో కూడిన ప్రవాహపు శక్తి చాలా ఎక్కువని... మార్గమధ్యంలో ఉండే రహదారులు, వంతెనలు, భవనాలు ఏవీ తట్టుకోలేవని తెలిపారు. వాస్తవానికి హిమాలయ పర్వత ప్రాంతంలో కొండచెరియలు విరిగి పడటం కొత్తేమీ కాదని, కానీ వాతావరణ మార్పుల పుణ్యమా అని ఇప్పుడు ఇలాంటి ఘటనలతో రాగల ప్రమాదాల గురించి పనరాలోచన చేయాల్సి ఉందని ఆయన హెచ్చరించారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలతోపాటు రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువ కావడం గమనించదగ్గ మార్పని మెహతా చెబుతున్నారు. గతంలో పగటి, రాత్రి ఉష్ణోగ్రతల్లో తేడా ఎక్కువగా ఉండేదని, ఫలితంగా రాత్రిపూట మంచు కరిగే వేగం తగ్గేదని ఆయన వివరించారు. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతూండటంతో హిమనీనదాలు పగలు, రాత్రి కరుగుతున్నాయని వివరించారు. భూతాపోన్నతితోపాటు హిమనీ నదాలు కుంచించుకుపోవడం, వర్ష, హిమపాతాల్లో వచ్చిన తేడాలు, ఆకస్మిక భారీ వర్షాలు, రాత్రిపూట ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, వదులు మట్టితో కూడిన హిమనీ నదీ గర్భాలు, లోతైన పర్వత సానువులు వంటిని అన్నీ హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు పెరిగేందుకు కారణమవుతున్నాయని మనీశ్ మెహతా చెబుతున్నారు.

# జిప్సీ డ్రేప్ సెట్ లో శృతిహాసన్ కొత్త అందాలు..

జిప్సీ డ్రేప్ సెట్ లో శృతిహాసన్ కొత్త అందాలు.. సినిమాలతోనే కాదు ఫ్యాషన్ సెన్స్ తో కూడా ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్న అతి కొద్ది మంది సెలబ్రిటీస్ లో శృతిహాసన్ కూడా ఒకరు . కమల్ హాసన్ కూతురిగా భారీ పాపులారిటీ అందుకున్న ఈమె తన తండ్రి ఇన్ఫ్లుయెన్స్ తో కాకుండా సొంత టాలెంట్ తో ఎదిగింది. నిత్యం సోషల్ మీడియాలో ఆకట్టుకుంటూ ఏదో ఒక అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ను అలరించే ఈమె.. తాజాగా జిప్సీ డ్రేప్ సెట్ తో ఆకట్టుకుంది. ఈ మేరకు ఇన్స్టాగ్రామ్ వేదిక పంచుకున్న ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. శృతిహాసన్ ధరించిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. లేబుల్ మోని కె అనే ఫ్యాషన్ బ్రాండ్ డిజైన్ చేసిన ఈ జిప్సీ డ్రిప్ సెట్ ను ఈమె ధరించింది. ప్రకాశవంతమైన ఊదా, గులాబీ రంగుల కలయికలో రూపొందించిన ఈ కార్సెట్.. బాడీకి అణువుగా సూట్ అయింది రంగురంగుల పూసలు, సీక్విన్ లతో ఎంబ్రాయిడరీ చేసిన ఈ కార్సెట్ ఈమె అందాన్ని రెట్టింపు చేసింది. ఇక దీనికి జతగా ముదురు ఊదా రంగులో కింది వరకు శాటిన్ క్లాత్ తో డిజైన్ చేసిన స్కర్ట్ ధరించింది. నాజూకైన నడుము భాగంతో ఆధునిక ఇండో – వెస్ట్రన్ రూపాన్ని పూర్తి చేసింది శృతిహాసన్. ఇకపోతే దీని ధర సుమారుగా రూ. 24 వేల నుండి రూ. 25 వేల వరకు ఉంటుంది . ఫ్యాషన్ ప్రియులకు ఇది పెద్ద ధర కాదు అనే కామెంట్లు కూడా వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి అయితే శృతిహాసన్ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ హృదయాలను దోచుకుంది. ఇందులో ఆమె లుక్ మాత్రమే కాదు తన మేకోవర్ ను సింపుల్ జువెలరీ , చక్కటి హెయిర్ స్టైల్ తో ఫుల్ ఫీల్ చేసుకుంది. పైగా ఈ ఫోటోలకు క్యాప్షన్ గా కొన్ని ఎమోజిస్ కి కూడా పంచుకుంది. అలా. ప్రవీణ్ రాజా స్టైల్ చేసిన ఈ లుక్.. శ్రేయ అద్దిన మేకప్.. అత్రాంగి డిజైన్ చేసిన జువెలరీ ఈమె అందాన్ని రెట్టింపు చేసేసాయి. శృతిహాసన్ విషయానికి వస్తే.. గాయనిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. అంతకుముందు కమలహాసన్ దర్శకత్వంలో తెరకెక్కిన హే రామ్ అనే చిత్రంలో బాల నటిగా తన కెరీర్ను ప్రారంభించింది. చిన్నప్పటినుండి సంగీతంపై శ్రద్ధ వహించిన ఈమె .. సింగర్ గా కూడా మంచి పేరు సొంతం చేసుకుంది. 2008లో సోహం షా దర్శకత్వంలో తెరకెక్కిన లక్ సినిమాలో ఇమ్రాన్ ఖాన్ సరసన నటిగా తొలిసారి ఇండస్ట్రీకి పరిచయమయ్యింది. ఈ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. సినిమా డిజాస్టర్ అయినా.. తన నటనతో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది. తెలుగులో అనగనగా ఓ ధీరుడు సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. గబ్బర్ సింగ్తో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది . సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్గా పేరు దక్కించుకున్న ఈమె.. ప్రస్తుతం ఆకాశంలో ఒక తార చిత్రంతోపాటు ట్రైన్, చెన్నై స్టోరీ వంటి చిత్రాలలో కీలకపాత్రలు పోషిస్తోంది





# ఈసారి హారర్ కథతో వస్తున్న అబ్బవరం దర్శకుడు







ఈసారి హారర్ కథతో వస్తున్న అబ్బవరం దర్శకుడు

ఒక గ్రామం, అక్కడి నమ్మకాలు, వాటి చుట్టూ మొదలయ్యే భయం. ఈ సెటప్‌తో కొత్త ఫోక్‌లోర్ హారర్ సినిమా మొదలైంది. ప్రస్తుతం ప్రొడక్షన్ నంబర్ 3గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మంటల్లో కనిపిస్తున్న మేక, చీకటి అడవి నేపథ్యం చూస్తే కథలో గ్రామీణ ఆచారాలు, భయానికి సంబంధించిన అంశాలు ఉండేలా కనిపిస్తోంది. కమిటీ కుర్రోళ్ళు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈశ్వర్ రాచి రాజు ఇందులో హీరోగా నటిస్తున్నాడు. నందిత, లిఖిత హీరోయిన్లుగా కనిపించనున్నారు. పూజిత పొన్నాడ, సింధు కాసారం కీలక పాత్రలు చేస్తున్నారు. సురేష్ గురు, రాయల్ శ్రీ, మట్టా శివకుమార్ కామెడీ పాత్రల్లో నటిస్తున్నారు. హారర్ కథలో కూడా సరదా సన్నివేశాలకు స్పేస్ ఉండేలా టీమ్ కాస్టింగ్‌ను సిద్ధం చేసింది. ఈ సినిమాకు శ్రీధర్ గాదే దర్శకత్వం వహిస్తున్నారు. కిరణ్ అబ్బవరం ఎస్ ఆర్ కళ్యాణ మండపంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఈసారి పూర్తిగా వేరే జానర్ ఎంచుకున్నారు. ఆ సినిమాలో ప్రేమ, ఫ్యామిలీ ఎమోషన్స్ ఎక్కువగా ఉంటే, ఇప్పుడు గ్రామీణ ఫోక్‌లోర్ ప్రపంచంలోకి వెళ్తున్నారు. కథ, కథనం కూడా ఈ జానర్‌కు తగ్గట్టుగా కొత్తగా ఉండేలా ప్లాన్ చేసినట్టు చిత్ర బృందం చెబుతోంది. సినిమా పూజా కార్యక్రమం కూడా పూర్తయింది. నిర్మాత కొదండ రామిరెడ్డి ఈ కార్యక్రమానికి వచ్చి స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందించారు. చుట్టాలబ్బాయి దర్శకుడు వీరభద్ర కెమెరా స్విచ్ ఆన్ చేశారు. చిత్ర యూనిట్ సమక్షంలో ముహూర్తపు సన్నివేశాన్ని పూర్తి చేశారు. శ్రీ ఐశ్వర్య లక్ష్మి మూవీస్ బ్యానర్‌పై వెంకట్ తలారి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టైటిల్‌ను ఇంకా ప్రకటించలేదు. షూటింగ్ షెడ్యూల్, టెక్నికల్ టీమ్, మిగతా నటీనటుల వివరాలను తర్వాత వెల్లడించనున్నారు. ప్రస్తుతం బయటకు వచ్చిన పోస్టర్‌తో మాత్రం విలేజ్ హారర్ టోన్‌ను ముందే పరిచయం చేశారు. చూస్తుంటే పవర్ఫుల్ కాన్సెప్ట్ తో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి కంటెంట్ క్లిక్కయితే బాక్సాఫీస్ వద్ద మంచి రిజల్ట్ ను అందుకుంటాయి. ఇక ఈ దర్శకుడు ఎలాంటి ట్విస్టులు ఇస్తాడో చూడాలి.

# యాక్షన్‌లో ఇరుక్కున్న కార్తికి..
# మళ్లీ లవర్ బాయ్ రూట్!



యాక్షన్‌లో ఇరుక్కున్న కార్తికి.. మళ్లీ లవర్ బాయ్ రూట్! కార్తి పేరు వినగానే ఇప్పుడు యాక్షన్ సినిమాలే ఎక్కువగా గుర్తుకొస్తున్నాయి. ఖాకీ, ఖైదీ, సర్దార్ తర్వాత ఇప్పుడు సర్దార్ 2తో కూడా అదే జోన్‌లో వస్తున్నాడు. అయితే ఆయన తర్వాతి తెలుగు సినిమా మాత్రం పూర్తిగా మరో రూట్లో వెళ్లబోతోంది. ఆవారాలో తెలుగు ప్రేక్షకులు చూసిన కార్తిని మళ్లీ గుర్తు చేస్తామని నిర్మాత నాగవంశీ ఇటీవల సర్దార్ 2 ఈవెంట్ లో చెప్పాడు. తెలుగులో కార్తికి మంచి గుర్తింపు తెచ్చిన సినిమాల్లో ఆవారాకు ప్రత్యేకమైన స్థానం ఉంది. తమన్నాతో కలిసి చేసిన ఆ రోడ్ లవ్ స్టోరీ, యువన్ శంకర్ రాజా పాటలు, కార్తి లుక్ అప్పట్లో యూత్‌కు బాగా చేరాయి. తమిళంలో పైయ్యాగా వచ్చిన ఈ సినిమా తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. కార్తిని యాక్షన్ హీరోగా కాకుండా చాలా క్యాజువల్‌గా, ప్రేమలో పడిన యువకుడిగా చూసిన సినిమా అది. ఆ తర్వాత కార్తి కెరీర్‌లో జోనర్లు మారుతూ వచ్చాయి. ఖాకీలో పోలీస్ ఆఫీసర్‌గా, ఖైదీలో జైలు నుంచి బయటకు వచ్చిన వ్యక్తిగా, సర్దార్‌లో స్పైగా కనిపించాడు. ఈ సినిమాలు తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చాయి. మధ్యలో వేరే కథలు చేసినా, ఇటీవలి కాలంలో కార్తి పేరు చెప్పగానే యాక్షన్, సీరియస్ పాత్రలే ముందుగా గుర్తొచ్చే పరిస్థితి వచ్చింది. అందుకే నాగవంశీ ఆవారా పేరును ప్రత్యేకంగా తీసుకురావడం ఇక్కడ ఇంట్రెస్టింగ్. అప్పట్లో తెలుగు ప్రేక్షకులు ఇష్టపడిన స్టైలిష్ కార్తిని మళ్లీ చూపిస్తామని ఆయన చెప్పారు. అయితే అప్పటి కార్తిని అలాగే కాపీ చేయడం ఇప్పుడు సాధ్యం కాదు. కార్తి వయసు, కెరీర్, ఇమేజ్ అన్నీ మారాయి. కాబట్టి ఇప్పుడు ఆయనకు సరిపోయే లవర్ బాయ్ పాత్రను కొత్తగా డిజైన్ చేయాల్సి ఉంటుంది. ఈ సినిమాను మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించబోతున్నాడు. కార్తిని లవర్ బాయ్‌గా చూపించడంతో పాటు చిన్న సూపర్ హీరో ఎలిమెంట్ కూడా ఉంటుందని నాగవంశీ చెప్పాడు. అంటే ఇది రెగ్యులర్ ప్రేమకథగా ఉండబోదు. యూత్ కామెడీతో పేరు తెచ్చుకున్న కళ్యాణ్ శంకర్ ఇప్పుడు కార్తి కోసం రొమాన్స్, కామెడీ, ఫాంటసీని ఒకే కథలో కలపబోతున్నాడు. ఆవారా వచ్చినప్పుడు కార్తి కెరీర్ మొదటి దశలో ఉన్నాడు. ఇప్పుడు ఆయనకు యాక్షన్ హీరోగా, నటుడిగా వేరే గుర్తింపు ఉంది. ఈ మధ్య ఎక్కువగా సీరియస్ పాత్రల్లో చూసిన కార్తిని మళ్లీ సరదాగా, స్టైలిష్‌గా చూపించే అవకాశం ఈ సినిమాతో దొరుకుతోంది. పైగా చిన్న సూపర్ హీరో టచ్ కూడా ఉంటుందని ముందే చెప్పేశారు కాబట్టి, కళ్యాణ్ శంకర్ కార్తి కోసం ఎలాంటి క్యారెక్టర్ ను డిజైన్ చేస్తాడో చూడాలి.

# నయన్ సెలక్షన్ లో నయా ఫార్ములా..

## అదే బిగ్ ఛాలెంజ్!



నయన్ సెలక్షన్ లో నయా ఫార్ములా.. అదే బిగ్ ఛాలెంజ్! లేడీ సూపర్ స్టార్ నయనతార అంటే ఒకప్పుడు గ్లామర్, స్టార్ హీరోల సినిమాలు, కమర్షియల్ ఎంటర్టైనర్లు గుర్తొచ్చేవి. కానీ ఇప్పుడు ఆమె సినిమా సెలక్షన్ లో ఛేంజ్ కనిపిస్తోంది. కథలో తన పాత్రకు ఎంత ఇంపార్టెన్స్ ఉంది? ఆ క్యారెక్టర్ కు ప్రేక్షకులతో ఎలాంటి కనెక్షన్ ఉంటుంది? అనే విషయాలపై నయన్ ఎక్కువగా ఫోకస్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇదే సమయంలో ఆమెకున్న భారీ స్టార్ ఇమేజ్ మాత్రం కొత్త ఛాలెంజ్ గా మారుతోంది. నయనతార కెరీర్ ను గమనిస్తే.. హీరోయిన్ గా మొదలై లేడీ సూపర్ స్టార్ గా ఎదిగిన తీరు చాలా స్పెషల్. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూనే.. లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా తన మార్కెట్ ను క్రియేట్ చేసుకుంది. ఒక స్టేజ్ లో హీరో లేకపోయినా నయనతార పేరు మీద సినిమాకు ఓపెనింగ్స్ వచ్చే రేంజ్ కు చేరుకుంది. దీంతో ఆమెను దృష్టిలో పెట్టుకుని కథలు తయారయ్యే పరిస్థితి కూడా వచ్చింది. అయితే ఇప్పుడు ఆ ఇమేజ్ నే మెయింటైన్ చేయడం ఆమెకు పెద్ద సవాల్‌గా మారుతోంది. నయనతార నుంచి ఆడియన్స్ కేవలం మంచి యాక్టింగ్ ను మాత్రమే ఆశించడం లేదు. ఆమె స్థాయికి తగ్గ రోల్, స్ట్రాంగ్ స్టోరీ, స్పెషల్ కాన్సెప్ట్ ను కోరుకుంటున్నారు. అంటే.. సాధారణ హీరోయిన్ పాత్రలో కనిపిస్తే సరిపోని పరిస్థితి. అదే సమయంలో ప్రతి సినిమాను లేడీ ఓరియెంటెడ్ గా మార్చడం కూడా పాజిబుల్ కాదు. ఇక్కడే నయన్ కొత్త సెలక్షన్ ఫార్ములా ఇంట్రెస్టింగ్ గా మారుతోంది. ఒకవైపు కమర్షియల్ సినిమాల్లో భాగమవుతూనే.. మరోవైపు తన రోల్ కు స్పెషాలిటీ ఉన్న ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుంటోంది. పెద్ద హీరోతో సినిమా అయినా, హీరోయిన్ చుట్టూ తిరిగే కథ అయినా.. తన పాత్రకు గుర్తుండిపోయే స్పేస్ ఉండేలా చూసుకుంటున్నట్టు కనిపిస్తోంది. మరో ఛేంజ్ కూడా ఉంది. గతంలో నయన్ ను స్క్రీన్ పై చూడటమే ప్రేక్షకులకు పెద్ద అట్రాక్షన్. ఇప్పుడు మాత్రం ఆమె రోల్ ఎలా ఉంటుంది? ఆ రోల్ ఏం చేస్తుంది? కథను ఎంతవరకు ముందుకు తీసుకెళ్తుంది? అనే ప్రశ్నలు కూడా కీలకంగా మారాయి. అంటే స్టార్ నయనతార కంటే.. నటిగా నయనతారను చూపించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే ఇక్కడే అసలు బిగ్ ఛాలెంజ్ ఉంది. ఆమె స్టార్ డమ్ ఎంత పెరిగితే.. రోల్స్ పై అంచనాలు కూడా అంతే పెరుగుతాయి. కొత్తగా కనిపించాలని ప్రయత్నిస్తే కొందరు ప్రేక్షకులు కనెక్ట్ కావాలి. కమర్షియల్ గా వెళ్లాలంటే మరికొందరి అంచనాలను అందుకోవాలి. ఆ రెండింటి మధ్య బ్యాలెన్స్ చేయడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం నయనతార ముందున్న అసలు పరీక్ష ఇదే. స్టార్ ఇమేజ్ తగ్గించకుండా.. నటిగా కొత్తదనాన్ని చూపించాలి. తనకు ఇప్పటికే ఉన్న మార్కెట్ కాపాడుకుంటూనే.. కొత్త జెనరేషన్ కు కూడా కనెక్ట్ అయ్యే రోల్స్ ఎంచుకోవాలి. ఆమె సెలక్షన్ లో కనిపిస్తున్న ఆ కొత్త ఫార్ములా ఎంతవరకు వర్కౌట్ అవుతుందనేది రాబోయే సినిమాలతోనే తేలనుంది.



# కాకా..దాదా..రాకా
# టైటిల్స్ తోనే దడ పుట్టిస్తున్నారుగా!

కాకా..దాదా..రాకా టైటిల్స్ తోనే దడ పుట్టిస్తున్నారుగా! సినిమా విజయానికి కథ, కథనాలతో పాటుగా ప్రేక్షకులను ఆకట్టుకునే టైటిల్ కూడా అంతే ముఖ్యం. మేకర్స్ క్యాచీగా ఉండే టైటిళ్ల కోసం ప్రత్యేకంగా అన్వేషిస్తుంటారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం చిత్రసీమలో రెండు అక్షరాల టైటిళ్ల హవా నడుస్తోంది.



తాజాగా ముగ్గురు కథానాయకుల సినిమాలకు -కాకా-, -దాదా-, -రాకా- అనే వినూత్నమైన టైటిళ్లు ఖరారు కావడం.. అవన్నీ ఒకే రకమైన ప్రాసతో ఉండటం సినీ ప్రియుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తోంది. యాదృచ్ఛికంగా కుదిరిన మూడు టైటిళ్లు ప్రకటించినప్పటి నుంచే నెట్టింట సందడి చేస్తున్నాయి. రెండు అక్షరాల ప్రాసతో కూడిన పేర్లు పలకడానికి సులువుగా, వినడానికి అత్యంత పవర్‌ఫుల్‌గా ఉన్నాయి. షార్ట్ అండ్ స్వీట్‌గా ఉన్న టైటిల్స్ అనౌన్స్‌మెంట్‌తోనే చిత్రాలపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి. సాధారణంగా ఇలాంటి రైమింగ్ టైటిల్స్ ఒకే సమయంలో రావడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. ఈ చిత్రాల్లోని మాస్ ఎలిమెంట్స్, కథా నేపథ్యాలు కూడా ఆ టైటిళ్లకు తగ్గట్లే అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. -కాకా-, -దాదా-, -రాకా- అనే పదాలు సాధారణంగా స్థానిక (మాస్) భాషలో పవర్‌ఫుల్ క్యారెక్టర్లను.. నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తులను సూచించడానికి ఉపయోగిస్తారు. దీంతో ఈ చిత్రాల్లో హీరోల పాత్రలు ఎంతో రగ్గడ్‌గా, యాక్షన్ ఓరియెంటెడ్‌గా ఉంటాయనే సంకేతాలను టైటిల్స్ ద్వారానే దర్శకులు హింట్0 ఇచ్చేశారు. నేటి తరం ప్రేక్షకులు సుదీర్ఘమైన పేర్ల కంటే కూడా గుర్తుంచుకోవడానికి వీలుగా ఉండే క్యాచీ టైటిళ్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో హ్యాష్‌ట్యాగ్‌లు క్రియేట్ చేయడానికి, ప్రచార చిత్రాలకు ఈ తరహా చిన్న టైటిళ్లు బాగా ఉపయోగపడతాయి. ఈ వ్యూహంతోనే నిర్మాతలు, దర్శకులు మునుపటి కంటే భిన్నంగా రెండు అక్షరాల పేర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. -కాకా- తో చిరంజీవి....-దాదా-తో బాలయ్య...-రాకా-తో బన్నీ ఇప్పటికే పట్టాలెక్కేసిన సంగతి తెలిసిందే. మూడు సినిమా సినిమా షూటింగ్ లు శర వేగంగా జరుగుతున్నాయి. ఈ వరుసలో ముందుగా బన్నీ-అట్లీ అండ్ కో.. తమ సైన్స్ ఫిక్షన్ కథకు -రాకా-గా ప్రకటించారు. ఆ తర్వాత కొన్ని నెలలకు చిరంజీవి అండ్ కో -కాకా- గా ఫిక్స్ అయ్యారు. తాజాగా నటసింహ బాలయ్య-గోపీచంద్ మలినేని అండ్ కో -దాదా-గా ఫిక్స్ అయ్యారు.మరి బాక్సాఫీస్ వద్ద ఈ -కాకా-, -దాదా-, -రాకా-ల హవా ఎలా ఉంటుందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. అభిమాన కథానాయకులు పవర్‌బఫుల్ టైటిళ్లతో ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగతా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ మూడు సినిమాల నుంచి విడుదలైన టైటిల్ పోస్టర్లు, గ్లింప్సులు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్‌లో నిలిచాయి.



# స్టార్ల నోటి దురద ఫలితం
# – కోట్లాది రూపాయల మూల్యం!

స్టార్ల నోటి దురద ఫలితం- కోట్లాది రూపాయల మూల్యం! సోషల్ మీడియా యుగంలో సెలబ్రిటీల ఒక చిన్న వ్యాఖ్యతో లేదా వీడియాలో నెగెటివ్ పోస్ట్ తో ప్రఖ్యాత సంస్థల వ్యాపారాలను, వాటి బ్రాండ్ ఇమేజ్‌ను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఫలితంగా సంస్థలు సైతం ఏమాత్రం వెనక్కి తగ్గకుండా సదరు స్టార్లపై కోట్లాది రూపాయల నష్టపరిహారం కోరుతూ రివర్స్‌లో డిఫమేషన్ కేసులు ఫైల్ చేస్తున్నాయి. తాజాగా బాలీవుడ్ నటి నోరా ఫతేహిపై ఒక ప్రైవేట్ ఏవియేషన్ కంపెనీ కేసు నమోదు చేయగా.. గతంలోనూ పలువురు ప్రఖ్యాత సెలబ్రిటీలు బ్రాండ్లు.. వ్యాపార సంస్థల చేతిలో చట్టపరమైన చిక్కుల్లో పడ్డారు. నోరా ఫతేహి – ప్రయివేట్ ఏవియేషన్ కంపెనీ దావా: బాలీవుడ్ నటి, డాన్సర్ నోరా ఫతేహి ఇటీవల ముంబై-జైపూర్ ప్రయాణంలో తాను ప్రయాణించిన చార్టర్డ్ విమానాన్ని ఉద్దేశించి సోషల్ మీడియాలో విమర్శలు చేశారు. ఆ విమానాన్ని -టాయ్ కార్-, -లేగో ప్లేన్- (టాయ్ విమానం) అంటూ అభివర్ణిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు పోస్ట్ చేశారు. కోట్లాది మంది ఫాలోవర్లు ఉన్న నోరా వ్యాఖ్యల వల్ల తమ కంపెనీ బుకింగ్స్ 15-20 శాతం పడిపోయాయని.. వ్యాపార ప్రతిష్ట తీవ్రంగా దెబ్బతిందని ఆరోపిస్తూ సదరు ఏవియేషన్ కంపెనీ గాంధీనగర్ కోర్టులో 3 కోట్ల సివిల్ డిఫమేషన్ దావా వేసింది. వీడియోలు వెంటనే డిలీట్ చేసి.. బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.

అంతర్జాతీయ పాప్ ఐకాన్, రియాలిటీ స్టార్ కిమ్ కర్దాషియాన్ ఫ్యాషన్ బ్రాండ్ -మిస్‌గైడెడ్- తన అవుట్‌ఫిట్ డిజైన్లను కాపీ కొట్టి అమ్మేస్తోందని.. తన పేరును అక్రమంగా వాడుకుంటోందని సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు, ఆపై కోర్టు వ్యాజ్యం తీవ్ర చర్చనీయాంశమైంది. కిమ్ వ్యాఖ్యలు తమ బ్రాండ్ వ్యాపారాన్ని దెబ్బతీశాయని సదరు బ్రాండ్ వాదించినా అంతిమంగా కోర్టు కిమ్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చి... సదరు ఫ్యాషన్ బ్రాండ్‌కు 2.7 మిలియన్ల డాలర్ల నష్టపరిహారం విధించింది. హాలీవుడ్ ర్యాపర్ కాన్యే వెస్ట్ ప్రసిద్ధ బ్రాండ్ అడిడాస్.. ఇతర బ్రాండ్లను ఉద్దేశించి.. సంస్థల నిర్వహణపై బహిరంగంగా వివాదాస్పద , అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఫలితంగా అడిడాస్ కంపెనీ ఆయనతో ఉన్న బిలియన్ డాలర్ల స్నీకర్ డీల్‌ను రద్దు చేసుకోవడమే కాకుండా.. బ్రాండ్ ఇమేజ్‌కు చేకూర్చిన నష్టానికి భారీ స్థాయిలో చట్టపరమైన నష్టపరిహార ప్రక్రియను ప్రారంభించింది.

సెలబ్రిటీ ఎండోర్స్‌మెంట్లు – కాంపిటీషన్ కమిషన్ అండ్ బ్రాండ్ కేసులు: భారతదేశంలోనూ పలువురు ప్రముఖ స్టార్లు (అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, ఎంఎస్ ధోని వంటి వారు) తాము ప్రచారం చేసిన ప్రాజెక్టులు లేదా బ్రాండ్లు ( రియల్ ఎస్టేట్, లెర్నింగ్ యాప్స్) విఫలమైనప్పుడు లేదా తప్పుడు వ్యాఖ్యలు చేసినప్పుడు రివర్స్ విమర్శలు– బ్రాండ్ ప్రతిష్ట దెబ్బతిన్నందుకు నష్టపరిహారం– చట్టపరమైన వివాదాల్లో చిక్కుకున్నారు. బ్రాండ్ ఒప్పందాలను ఉల్లంఘించి ఇతర పోటీ సంస్థలను పొగడటం లేదా అసత్య ప్రచారాలు చేయడం వల్ల బ్రాండ్లు స్టార్లకు చట్టపరమైన నోటీసులు జారీ చేసిన సంఘటనలు ఉన్నాయి. సామాజిక మాధ్యమాల్లో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్న స్టార్స్ చేసే వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత అభిప్రాయాలుగా మిగిలిపోకుండా.. కంపెనీల కోట్లాది రూపాయల వ్యాపారాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అందుకే ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్లు – ఏవియేషన్ కంపెనీలు సెలబ్రిటీల -నోటిదురద-ను చట్టపరంగా ఎదుర్కొంటూ భారీ డిఫమేషన్ కేసులతో బుద్ధి చెబుతున్నాయి. ముక్కు పిండి కోట్లాది రూపాయల నష్టపరిహారాన్ని గుంజుకుంటున్నాయి.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .